ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శనివారం 05-09-2026 పేజీలు : 16



### పోలీస్ కానిస్టేబుల్‌పై

## కత్తితో హత్యాయత్నం

తొర్రూరు సెప్టెంబర్ 04(విజన్ ఆంధ్ర): తొర్రూరు పట్టణంలోని 14వ వార్డులో,కుటుంబ, కలహాల పై డయల్-112కు ఫిర్యాదు రావడంతో స్పందించిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్, జాటోత్ రామచంద్రుపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి,పాల్పడ్డాడు. వివరాల ప్రకారం, భార్యాభర్తల గొడవను పరిష్కరించేందుకు వెల్లిన కానిస్టేబుల్‌పై కోటేశ్వరరావు అసభ్య పదజాలంతో దూషిస్తూ కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ ఎడమ చంక భాగంలో రక్తగాయం కాగా,సాయిమల్టీస్పెషాలిటీ,ఆసుపత్రిలో,చికిత్స,అందించి ఆరు కుట్లు వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని తదుపరి చర్యల నిమిత్తం తొర్రూరు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి తరలించడం జరిగిందని తొర్రూరు సిఐ గణేష్,ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు.

## షాద్‌నగర్ బస్టాండ్

# ఆదాయంలో టాప్... వసతుల్లో ఫ్లాప్




- వాణిజ్య అద్దె రూపంలో 10 లక్షల ఆదాయం..
- ప్రయాణికులకు మాత్రం మొండిచేయి
- కుర్చీలు లేవు.. మంచినీళ్లు లేవు.. పారిశుద్ధ్యం అంతంతే

షాద్ నగర్, విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 4: షాద్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఆదాయం రోజురోజుకూ పెరుగుతోంది. కానీ ప్రయాణికుల సౌకర్యాలు మాత్రం పడకేశాయి. బస్టాండ్ సముదాయంలోని దుకాణాలు, వాణిజ్య స్థలాల అద్దెల రూపంలో నెలకు సుమారు రూ. 10 లక్షల ఆదాయం సమకూరుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. దీనికి తోడు టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం వేరు. ఇంత భారీగా రాబడి ఉన్నా.. కనీస వసతుల కోసం ఖర్చు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రద్దీ ఎక్కువ.. వసతులు తక్కువ

పట్టణ విస్తరణతో బస్టాండ్‌కు ప్రయాణికుల తాకిడి పెరిగింది. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు నిత్యం వేలాదిగా రాకపోకలు సాగిస్తున్నారు. కానీ వారికి

16 పేజీలో...

## గ్రామాల అభివృద్ధి లక్ష్యం

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల అభివృద్ధి
- సూరారం అభివృద్ధికి రూ.2 కోట్ల 4 లక్షల తో మౌలిక వసతుల కల్పన
- పనులకు శంకుస్థాపన చేసిన ఎం.పి.డి.కె.అరుణ
- పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా

15 పేజీలో...

## 12వ వేజ్ బోర్డు వేతన సవరించాలనీ డిమాండ్

### - సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర)12 వ వేజ్ బోర్డు వేతన సవరణ డిమాండ్ లో బొగ్గు పెన్షన్ దారులకు కరువు భత్యం తో కూడిన 50% శాతం పెన్షన్ పెంచే డిమాండ్ ను కూడా పొందుపరచాలని జాతీయ కార్మిక సంఘాలకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు .

14 పేజీలో...

# గంజాయి పట్టివేత

### – ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబరు 04, (విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం తాటికొండ క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తుల వద్ద రూ 5 లక్షల 37 వేల 5 వందల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు సిఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం గంజాయి రవాణా చేస్తున్నట్లు పక్క సమాచారంతో ఎస్ఐ పి రాజేష్ సిబ్బందితో తాటికొండ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించచరు. హనుమకొండ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న ఓడి 30 జె 0285 నెంబర్ గల బైక్ పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ఆపి విచారించగా వారి వద్ద ఉన్న తెలుపు రంగు సంచిలో సుమారు 10.750 కేజీల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా కలిమెల మండలం మలబరం గ్రామానికి చెందిన మనోజ్ మడి, నెలకోట గ్రామానికి చెందిన మడకం ముకేష్ లు వారి స్నేహితుడైన జోగ భీమ మడకాని వద్ద గంజాయిని తీసుకొని హైదరాబాదుకు తరలిస్తున్నట్లు అంగీకరించారు. ఆ ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారి నుండి బైక్, ఒక ఫోన్ తోపాటు రూ.5,37,500 ల విలువ చేసే 10.750 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం

### - కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్

లక్షెట్టిపేట సెప్టెంబర్ 04( విజన్ ఆంధ్ర) సమాజంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.



16 పేజీలో...

## గడ్డిమందు కొట్టి పత్తి పంట ధ్వంసం....

**- సారంగాపూర్ శివారులో గుర్తుతెలియని వ్యక్తుల ఘాతుకం**

**- 1.5 ఎకరాల్లో ఎండిపోయిన చేను**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**



సారంగాపూర్, సెప్టెంబర్ 3 (విజన్ ఆంధ్ర): మండలంలోని సారంగాపూర్ శివారు సర్వే నంబర్ 281 లో గుర్తుతెలియని దుండగులు పత్తి పంటపై గడ్డిమందు పిచికారీ చేసి పంటను ధ్వంసం చేశారు. ?బాధితుడు బంగ్లా రాజు రెడ్డి తండ్రి: బంగ్లా ముత్యంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... తనకు సర్వే నంబర్ 281 లో ఉన్న 2.5 ఎకరాల భూమిలో పత్తి సాగు చేస్తున్నారు. గత ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పొలంలోకి చొరబడి సుమారు 1.5 ఎకరాల విస్తీర్ణంలోని పత్తి పంటపై తీవ్ర ప్రభావం చూపే గడ్డిమందును పిచికారీ చేశారు. మందు పిచికారీ చేయడంతో చేతికొచ్చే దశలో ఉన్న పత్తి మొక్కలు పూర్తిగా ఎండిపోయి నశించిపోతున్నాయి. కంటికి రెప్పలా కాపాడుకున్న పంట కళ్లముందే నాశనం కావడంతో తనకు రూ. 50 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు రాజు రెడ్డి వాపోయారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలని, పంటను నాశనం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

# అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి..!!

**- 15 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన..!**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి..**

మరిపెడ,విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో గ్రామ అభివృద్ధి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. అబ్బాయిపాలెం గ్రామంలో బీసీ కాలనీ కామిండ్ల వెంకన్న, వెంకన్న బజార్ కు సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన కార్యక్రమానికి యుగంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ బోడ సోమన్న, పంచాయతీ రాజ్ ఏ ఈ అజయ్ తో కలిసి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే దర్గాల బజార్ లో సిసి రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్థానిక అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి వెంకన్న లు యుగంధర్ రెడ్డి ని, స్థానిక సర్పంచులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్.కె షరీఫ్, స్థానిక వార్డు సభ్యులు జినక ఉపేందర్, శ్రీమతి నందిపాటి ఉప్పలమ్మ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామ నాయకులు అలవాల శ్రీనివాస్ రావు, బెస్త సంజీవ రావు, జి నక రామ్మూర్తి, ఏక స్వామి, పరశురాములు, బాలు నాయక్, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇల్లు..!

ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి..

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో శ్రీమతి గంధసిరి ఉమా ఇందిరమ్మ ఇల్లు ను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లును మహిళలు అనుకున్న సమయంలో పూర్తి చేసి లబ్ధి పొందడం అభినందనీయమని అన్నారు. కొంతమందికి ఇల్లు ఇచ్చిన ఉపయోగించుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన ఇండ్లను పూర్తి చేసుకొని ప్రభుత్వం ఇస్తున్న ఐదు లక్షల రూపాయలను లబ్ధి పొందాలని వారికి సూచించారు. అనంతరం యుగంధర్ రెడ్డిని, సర్పంచిని శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సర్పంచ్ బోడ సోమన్న, ఉప సర్పంచ్ ఎస్ కే షరీఫ్,మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య, వార్డు సభ్యులు జినక ఉపేందర్,నందిపాటి ఉప్పలమ్మ,గ్రామ నాయకులు పరశు రాములు,రామ్మూర్తి, సంజీవరావు,యకస్వామి, బాలు నాయక్, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 8న వాయిదా పడిన అడెల్లి ఆలయ టెండర్లు

సారంగపూర్ సెప్టెంబర్ 04 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అడెల్లి మహాపోచమ్మ ఆలయ ప్రాంగణంలో వివిధ సేవల నిర్వహణకు సంబంధించి ఈ నెల 8వ తేదీన బహిరంగ టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే.భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అనివార్య కారణాల వల్ల వాయిదా పడిన ఈ టెండర్లను తిరిగి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.

# స్మార్ట్ కార్డుల అందజేసిన సర్పంచ్

ముధోల్:04సెప్టెంబర్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్ లోని రేషన్ షాప్ 06 లో సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్ స్మార్ట్ కార్డులను శుక్రవారం లబ్ది దారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డుల తో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల వివరాలను సులభంగా పొందవచ్చు న్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.నిరంతరం గా రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగ తుందని మీ సేవలో దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్లు ఏనుపోతుల శంకర్, భోజరామ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉపకరణాలు అందేదెప్పుడు?



**- 40 రోజుల్లో ఇస్తామన్న హామీ.. రెండేళ్లు గడిచినా జాడలేని పరికరాలు**

**- 120 మందికి పైగా దివ్యాంగుల దరఖాస్తులు.. పక్క జిల్లాలో 800కు పైగా ఉపకరణాల పంపిణీ**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 4 : దివ్యాంగుల జీవితాల్లో కొంతైనా వెలుగులు నింపుతాయన్న ఆశతో దరఖాస్తు చేసుకున్న వారికి నిరాశే మిగిలిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానమైన అలింకో సంస్థ ద్వారా ఉపకరణాలు అందిస్తామని షాద్ నగర్ బీజేపీ సీనియర్ నేతలు పట్టణ కేంద్రంలోని సాయి రాజా కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 120 మందికి పైగా దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులు తీసుకున్న సమయంలో 40 రోజుల్లో మీకు అవసరమైన ఉపకరణాలు అందిస్తామని హామీ ఇచ్చినా.. రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క పరికరం కూడా అందలేదని ఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

-హామీ ఎక్కడ.. పరికరాలు ఎక్కడ?

దివ్యాంగులకు నడక, వినికిడి, దైనందిన అవసరాలకు ఉపయోగపడే ఉపకరణాలు ఎంతో కీలకం. తమ అవసరాలకు అనుగుణంగా పరికరాలు అందుతాయనే ఆశతో దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే హామీ ఇచ్చిన గడువు ముగిసి నెలలు, సంవత్సరాలు గడిచినా పరికరాల పంపిణీ జరగకపోవడంతో వారు తీవ్ర నిరాశకు గురవుతున్నారని భుజంగరెడ్డి పేర్కొన్నారు. 40 రోజుల్లో అందిస్తామని చెప్పి.. రెండేళ్లు గడిచినా ఎందుకు అందించలేదని ఆయన ప్రశ్నించారు.

పక్క జిల్లాలో పంపిణీ.. ఇక్కడ ఎందుకు ఆలస్యం?

పక్కనే ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో దాదాపు 800కు పైగా ఉపకరణాలు దివ్యాంగులకు అందించినట్లు భుజంగరెడ్డి తెలిపారు. అక్కడ పంపిణీ జరిగితే రంగారెడ్డి జిల్లాలో మాత్రం దివ్యాంగులకు ఉపకరణాలు అందించడంలో స్థానిక నేతలు ఎందుకు విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారు. దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం మాత్రమే కాకుండా, వాటిని సంబంధిత సంస్థకు చేరవేసి, అర్హులకు త్వరితగతిన ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా స్థానిక నాయకత్వంపై ఉందన్నారు.

స్థానిక నేతలు చొరవ చూపాలి

కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానమైన అలింకో సంస్థ ద్వారా ఉపకరణాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని భుజంగరెడ్డి కోరారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న 120 మందికి పైగా దివ్యాంగుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, వారికి అవసరమైన ఉపకరణాలను త్వరగా అందించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై రంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ అధ్యక్షుడు ప్రత్యేక చొరవ తీసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి దివ్యాంగులకు ఉపకరణాలు అందేలా కృషి చేయాలని ఆయన కోరారు.

దివ్యాంగుల ఎదురుచూపులకు తెరపడేనా?

రెండేళ్లుగా ఉపకరణాల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగులకు ఇకనైనా న్యాయం జరుగుతుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దరఖాస్తులు స్వీకరించి హామీలు ఇవ్వడం కాకుండా.. వాటిని ఆచరణలో పెట్టి అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు అందించాలని వారు కోరుతున్నారు. దివ్యాంగుల అవసరాలు ఆలస్యం చేయాల్సిన అంశాలు కావని.. మానవతా దృక్పథంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ఉపకరణాల పంపిణీ చేపట్టాలని ఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి డిమాండ్ చేశారు.

# హుస్నాబాద్ పట్టణంలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో నీటి కష్టాలు

**- నాలుగైదు రోజులకు ఒకసారి నీటి సరఫరా అది కూడా సరిపడా నీరు రావడం లేదు**

**- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన అధికారులు స్పందించరు పాలకవర్గం పట్టించుకోదు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 4 : సిద్దిపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటికి లక్షల రూపాయల నిధులు వెచ్చిస్తున్న అధికారుల నిర్లక్ష్యం సమన్వయం లేకపోవడం పాలకవర్గం పట్టించుకోకపోవడంతో మిషన్ భగీరథ నీరు సక్రమంగా కాకపోవడంతో హుస్నాబాద్ పట్టణంలో త్రాగునీరు,ఇతర అవసరాలకు నీటి కష్టాలు మొదలయ్యాయి. ఎండాకాలం రాకముందే ఇప్పుడే నీటికష్టాలు మొదలైతే రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉ ంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హుస్నాబాద్ లో త్రాగునీటి కొరకు సరఫరాకై లక్షల బడ్జెట్ పెడుతున్నామని ఖర్చు చేస్తున్నామని అధికారులు పాలకవర్గం చెప్పున్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం.ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం అధికారుల నిర్లక్ష్యంతో క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కాకపోవడంతో త్రాగునీరు ఇతర అవసరాలకు నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు రోజువారి అవసరాల కోసం మిషన్ భగీరథం ద్వారా తలసరి 135 లీటర్ల నీటిని అందించాల్సి ఉండగా నాలుగు



లేదా ఐదు రోజులకు ఒకసారి అది కూడా ఎప్పుడు సమయ పాలన లేకుండా ఎప్పుడు విడుదల చేస్తారో తెలవని విధంగా కొద్దిపాటి నీళ్లను సరఫరా చేస్తున్నారు. విడుదల చేసిన నీరు కూడా సరిపోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. గతంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతారాయం ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేవారు కనీసం నీటి సరఫరా జరగని వార్డులలో ట్యాంకర్ల ద్వారా కూడా నీటి సరఫరా చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. వాస్తవానికి హుస్నాబాద్ లో ఉన్న వాటర్ ట్యాంకులలో రాత్రి నీరు నింపి ఉ దయం 6 గంటలకు నీరు సరఫరా చేసేవారు అధికారుల నిర్లక్ష్యం పాలకవర్గం పట్టించుకోకపోవడంతో ఉదయం ట్యాంక్ లలో నీళ్ళు నింపడం అది కూడా పూర్తిస్థాయిలో నింపకపోవడం, సమయపాల లేకుండా ఇష్టారాజ్యంగా నీరు సరఫరా చేస్తున్నారని, సరిపడా నీళ్ల సరఫరా చేయడం లేదని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు.మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు పాలకవర్గం స్పందించాలని మిషన్ భగీరథ నీరు ప్రతిరోజు పట్టణంలో సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఎప్పుడు నీటి సరఫరా విషయంలో అధికారులను ప్రశ్నించిన దింతో ప్రధాన పైపుల లీకేజీలు మోటర్ల మరమ్మత్తులు పంపింగ్ వ్యవస్థలో సాంకేతిక కారణాలు సాకులు చెబుతూ అధికారులు పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తున్నారు. మున్సిపల్ అధికారులను మిషన్ భగీరథ నీటి సరఫరా విషయములో వారి దృష్టికి సమస్య తీసుకువెళ్లి వివరణ కొరకు ప్రయత్నం చేయగా అధికారులు అందుబాటులోకి రాలేదు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకవర్గం స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరా లోపాలను గుర్తించి నీటి సరఫరాల ప్రతిరోజు విడుదల చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న స్పందించడం లేదు:కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్

హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో మిషన్ భగీరథ,మున్సిపల్ అధికారుల సమన్వయం లేకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నీటి సరఫరాలో లోపాలు ఉన్నాయని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడంలేదని 13వ వార్డు కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు నీటి సరఫరా సక్రమంగా జరిగేదని గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో అధికారుల నిర్లక్ష్యం పాలకవర్గం పట్టించుకోకపోవడంతో సమస్య జటిలమైందని నీటి సరఫరా సరిగా సక్రమంగా చేయడం లేదని అన్నారు.

---

# 1000 రోజుల పాలన హామీలు ఎక్కడ

**- ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయి**

**- తులం బంగారం, మహిళలకు స్కూటీలు, రూ.2,500 హామీ ఏమైంది..**

**- ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు**

**- మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

పెద్ద శంకరంపేట్, సెప్టెంబర్ 4: విజన్ ఆంధ్ర: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆరోపించారు. పెద్దశంకరంపేట మండల కేంద్రంలో నిర్వహించిన మహిళా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.

కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని భూపాల్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రభుత్వం ప్రజల ముందు స్పష్టమైన లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల సమస్యలను, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అసెంబ్లీలో ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజల తరఫున ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని భూపాల్‌రెడ్డి తెలిపారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులకు ఆహ్వాన పత్రిక అందజేత

**-దుర్గామాత అనుగ్రహం అందరి పై ఉండాలి**

**-అంగడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ రాములు గౌడ్**



మార్కుక్ సెప్టెంబర్ 04,(విజన్ ఆంధ్ర ) :సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ లో నిర్వహిస్తున్న దుర్గామాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం నాడు గణేష్ పల్లి లో చేబర్తి మాజీ సర్పంచ్ అశోక్,గణేష్ పల్లి మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు కు అంగడి కిష్టాపూర్ ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్ తో కలిసి ఆహ్వాన పత్రిక ను అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు,అందరికీ ఆహ్వాన పత్రికలు అందజేయడం జరుగుతుందని,విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శనివారం నుండి ప్రారంభమవుతాయని,ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

# జోర్దార్ గ కొనసాగిన ఆలయంలో పూజలు అన్నదానం

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర (ఆర్. సి) సెప్టెంబర్ 04:– "అలకొండ పురి రమ్య నగ్ర: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏ బాల్కొండలో 524 సంవత్స రాలనుండి శ్రీ నిమిషంబ దేవి కొలువై ఉ ంది.నిజామాబాదు జిల్లా బాల్కొండ లో ఉన్న శ్రీ నిమిషంభ దేవి అమ్మ వారికి మెదక్ నిజామాబాదు,ఆదిలా బాద్, నిర్మల్, జగిత్యాల మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులైన నారీ మానులచే అమ్మవారికి మొక్కులు,ఒడి బియ్యాలు సమర్పించు కున్నారు.ప్రతి నెల మొదటి శుక్రవారం అన్న దానంలో భాగంగా సెప్టెంబర్ మొదటి శు క్రవారం టోకెన్ నం (80) బాల్కొండ లోని ఆలయ ప్రారంభ కర్తలైన చౌదరి గంగా ధర్,చిన్న గంగాధర్ కుమారు డైన బి. కమల్,బి.జనార్దన్ నెత్రుత్వంలో అన్నదాన కార్యక్రమాన్ని శ్రీమతి, శ్రీ బ్రహ్మ రౌతు రమ చౌదరి గంగా ధర్,పద్మ ,లక్ష్మి బాయి,హారిక, జగన్, విజయ చిన్న గంగాధర్, సౌమ్య, నిమిష ,జయచిత్ర ఆధ్వ ర్యంలో అన్నదానం నిర్వా హిశీచారు. "అన్న దానం మహాదానం"అన్నదానం చేస్తే పుణ్య ఫలం, ఆకలితో ఉన్న వారికి అన్నం దానం చేయడం వల్ల "నిత్యం అన్నపూర్ణ " కొలిచినట్లే కాకుండా ఆ ఇంట్లో సిరి సంపాదలకు నిలయంగా మారు తుందని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావుఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

ఆలయంలో పనులకు చేయూత ఇవ్వండి

ఈ ఆలయంలో పలు అభివృద్ధి పనులు జరుగా నున్నాయని (1).ఆలయంలో ఉత్తర దక్షిణ సింహా ద్వారం పనులు.(2).శ్రీ నిమిషంబ దేవి కల్యాణ మండపం నిర్మాణం త్వరలో ప్రారంభం కాబోతున్నా



యని అమ్మ వారి భక్తులు పంపే కానుకలు " శ్రీ నిమిషంబ దేవి టెంపుల్ డెవలప్మెంట్ సొసైటి " అకౌంట్ నంబర్ 073710011109628 యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా "బాల్కొండ " నిజామాబాదు బ్రాంచి ఐ. ఆఫ్. ఎస్.సి. నం.యు.బి.ఐ.యన్. 0807371.లేదా క్యూ.. ఆర్. కోడ్ ద్వారా పంపి "స్క్రీన్ షాట్" ను 9666759297 నంబర్కు పంపాలని ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కోరారు.

అన్న దానానికి ఖాళీలు

2026,అక్టోబర్ నుండి 2026 డిసెంబర్ వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకు నే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహ ఫోటోలతో 9666759297 నంబ రకు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కోరారు.



## పరకాల ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్‌రెడ్డి

హనుమకొండ జిల్లా పరకాల : దామెర మండలం కేంద్రంలో నిర్మిస్తున్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.డెయిరీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక, స్థల పరిస్థితులు, రహదారి సౌకర్యం తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించి,పలు సూచనలు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు పాడి పరిశ్రమ ద్వారా అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా డెయిరీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## పరకాల నూతన సర్కిల్-ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్



పరకాల నూతన సర్కిల్-ఇన్స్పెక్టర్ గా భాద్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సన్మానించిన టీపీసీసీ SC సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను, పరకాల మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దుగ్యాల రాజేశ్వర్ రావు, నాయకులు బొచ్చు భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు రాఘవ తదితరులు.

# తరతరాలకు వెలుగునిచ్చే జ్ఞానదాతలు.. ఉపాధ్యాయులు.

"తన జీవితాన్ని వెలుగుగా మార్చుకుంటూ.. ఎందరో జీవితాల్లో వెలుగులు నింపేవాడే గురువు..అక్షర జ్ఞానంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, జీవిత విలువలు నేర్పే గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు..



కుకునూరుపల్లి, సెప్టెంబర్ 04,విజన్ ఆంధ్ర : అక్షరం నేర్పి.. ఆలోచనను పెంచి.. జీవితానికి మార్గం చూపించే మహోన్నత వ్యక్తి గురువు..లి తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువు ఆ జీవితానికి ఒక అర్థాన్ని, లక్ష్యాన్ని చూపిస్తాడు. అందుకే గురువు స్థానం సమాజంలో ఎప్పటికీ ప్రత్యేకమే. ప్రతి విద్యార్థి జీవితంలో గురువు పాత్ర చెరగని ముద్ర వేస్తుంది. పాఠ్యపుస్తకాల్లోని పాఠాలను బోధించడంతో ఉపాధ్యాయుడి బాధ్యత పూర్తికాదు. విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం, తప్పు చేసినప్పుడు సరిదిద్దడం, కష్టాల్లో ధైర్యం చెప్పడం, లక్ష్యాన్ని చేరుకునేలా ప్రోత్సహించడం.. ఇవన్నీ గురువు బాధ్యతల్లో భాగమే.

**మారుతున్న కాలంలో గురువు పాత్ర మరింత కీలకం**

నేటి సాంకేతిక యుగంలో సమాచారం కోసం పుస్తకాలు, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు ఎన్నో మార్గాలను అందిస్తున్నాయి. కానీ ఏది మంచో.. ఏది చెడో.. ఏ సమాచారాన్ని ఎలా ఉపయోగించాలో చెప్పే మార్గదర్శి మాత్రం గురువే. మార్కులు, ర్యాంకులకే విద్య పరిమితం కాకుండా విద్యార్థుల్లో మానవత్వం, క్రమశిక్షణ, బాధ్యత, నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం.

లిఒక్క మాట.. ఓ జీవితాన్ని మార్చగలదు..లి

విద్యార్థి నిరాశలో ఉన్నప్పుడు గురువు చెప్పే ఒక్క ప్రోత్సాహకరమైన మాట అతనిలో కొత్త ఆశను నింపుతుంది. తాను సాధించలేనని భావించిన విద్యార్థిలో సైతం "నువ్వు చేయగలవు "అనే నమ్మకాన్ని కలిగించేది గురువే. ఎంతోమంది విద్యార్థుల విజయాల వెనుక కనిపించని శక్తిగా నిలిచేది ఉపాధ్యాయుడి ప్రోత్సాహమే.

లివిద్యార్థి విజయమే గురువుకు నిజమైన గౌరవంలి

గురువుకు కావాల్సింది పెద్ద బహుమతులు కాదు.. తన విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం, మంచి వ్యక్తిగా నిలవడం. తాను బోధించిన విద్యార్థి విజయాన్ని చూసినప్పుడు కలిగే ఆనందం ఏ పురస్కారానికీ సాటిరాదు.

లిగురువు వెలిగించిన జ్ఞానదీపం.. ఒక్క విద్యార్థి జీవితాన్నే కాదు.. భవిష్యత్ తరాలను వెలిగిస్తుంది.లి

భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి లిహృదయపూర్వక ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు.

గురువు ఉన్న చోట జ్ఞానం ఉంటుంది.. జ్ఞానం ఉన్న చోట అభివృద్ధి ఉంటుంది.. అభివృద్ధి ఉన్నచోట సమాజానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది..

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ నిరసన..

- పరకాల అంబేద్కర్ సెంటర్లో వంటావార్పు..
- రోడ్డుపైనే మహిళలతో భోజనం చేసిన చల్లా..
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..
- మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు తీరని అన్యాయం
- చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 4 పరకాల: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.రోడ్డుపైనే పొయ్యిలు వెలిగించి వంటలు చేసి మహిళలతో కలిసి మాజీ ఎమ్మెల్యే భోజనం చేస్తూ నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా ప్రజలకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు.



కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద ఇస్తామన్న తులం బంగారం ఎక్కడుందని ప్రశ్నించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు.

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని గొప్పలు చెప్పుకుంటూ.. మరోవైపు పురుషులపై చార్జీల భారం పెంచి కుటుంబాల్లోనే పంచాయతీలు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.

మహిళల రక్షణకు పటిష్టమైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఆ హామీని కూడా పట్టించుకోవడం లేదన్నారు. మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని చెప్పి ఆ హామీని పక్కన పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాలకు నిర్మించిన భవనాలే నేటికీ కనిపిస్తున్నాయని, మహిళా సంఘాల సభ్యులను అడిగితే ఎవరు వారి కోసం పనిచేశారో చెబుతారని అన్నారు.

మహిళా కమిషన్‌ను బలోపేతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కమీషన్ల వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తోందని చల్లా ధర్మారెడ్డి ఘాటుగా విమర్శించారు.

కేసీఆర్ కిట్‌ను మాయం చేసి గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన భరోసాను దూరం చేశారని, మహిళలకు రూ.2,500 ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధులకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన పెన్షన్లే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేముందని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుచేస్తూ.. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ కోసం జేఏసీ ధర్నా..

సారంగాపూర్ సెప్టెంబర్ 04 (విజన్ ఆంధ్ర): ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ధర్నాను విజయవంతం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు యాటకారి సాయన్న ముదిరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలను కలిసి ధర్నా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామగిరి రవీందర్, కల్లూరు సుధాకర్, సుదర్ సింగ్, శివరాజ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీడర్ బైఫర్కేషన్‌తో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాణిక్య నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ నిలిపివేత**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర): ఫీడర్ బైఫర్కేషన్ పనుల కారణంగా ఈ నెల 5న (శనివారం) కుత్బుల్లాపూర్ 11 కేవీ మాణిక్య నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కుత్బుల్లాపూర్ ఏఈ ఓ ప్రకటన లో తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయం వాణి నగర్, ఇంద్రాసింగ్ నగర్, వెంకటేశ్వర నగర్, మహేంద్ర నగర్, కాకతీయ నగర్, కంచన్‌వాలా మెయిన్ రోడ్డు, శ్రీనివాస్ నగర్, సుదర్శన్‌రెడ్డి నగర్ ప్రాంతాల్లో ఉంటుందని పేర్కొన్నారు. కావున వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నంగునూరులో ఘనంగా యాదవ సంఘం ర్యాలీ

నంగునూరు, మండలం సెప్టెంబర్ 4 విజన్ ఆంధ్ర : శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలో నంగునూరు గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని నామస్మరణతో ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. నినాదాలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా "జై శ్రీకృష్ణ"నినాదాలతో నంగునూరు మండల కేంద్రం మార్మోగింది. యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. శ్రీకృష్ణుడి



బోధనలు, ఆదర్శాలను ప్రజలు ఆచరించాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ర్యాలీలో నంగునూరు గ్రామ యాదవ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలి

**- చేవెళ్ల డిక్లరేషన్, అంబేద్కర్ అభయహస్తం వెంటనే అమలు చేయాలి: దేవులపల్లి రాజేందర్ మాదిగ**

నంగునూరు మండలం సెప్టెంబర్ 4 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో అత్యధికంగా ఉన్న మాదిగలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, చేవెళ్ల డిక్లరేషన్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు కేటాయించిన సంక్షేమ పథకాల నిధులను ఎస్సీల సంక్షేమానికే వినియోగించాలని, వాటిని పక్కదారి పట్టిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కరోనా సమయంలో సైతం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషించారని రాజేందర్ మాదిగ పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హత కలిగిన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని డిమాండ్



చేశారు. మాదిగల సమస్యలు అనేకం ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయకపోతే అక్టోబర్‌లో హైదరాబాద్‌లో 'మహా గర్జన' నిర్వహించి మాదిగల ఐక్యత, ఉద్యమ బలాన్ని ప్రభుత్వానికి చూపిస్తామని రాజేందర్ మాదిగ స్పష్టం చేశారు. ఈ నెల 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మాదిగల సమస్యలను రాజకీయ పార్టీలు ప్రస్తావించి, పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, పల్నాటి రాజు, దేవులపల్లి సురేష్, బాలయ్య, కనకయ్య, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

**- కాంగ్రెస్ ప్రభుత్వ వేయి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం**

**- హామీలు కొండంత - అమలు చీమంత.**

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**

**- కాంగ్రెస్ పార్టీ వేయి రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ సమరభేరి**

**- తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వంట వార్పు నిర్వహించిన బిఆర్ఎస్ నేతలు....**

నందిగామ:సెప్టెంబర్ 04(విజన్ ఆంధ్ర న్యూస్); కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ వేయి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యమని,ఇచ్చిన హామీలు కొండంత - అమలు చేసిన పనులు చీమంత అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వేయి రోజుల పాలనను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన,వంట వార్పు కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి అయినా హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీల



అమలులో వైఫల్యం చెందిందని ఆరోపించారు. రాష్ట్రంలో యువత,నిరుద్యోగులు, మహిళలు,రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని తెలిపారు. కాంగ్రెస్ నిర్బంధ పాలనలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని,ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నదాతలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానంగా నిరుద్యోగం,యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలు,నిరుద్యోగ భృతి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సంక్షేమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సరిగ్గా అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతులకు రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రూ.2 లక్షల రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని,రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని ఆ హామీని కూడా నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అందిన రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు కనీసం పది గంటల పాటు కూడా నిరంతర విద్యుత్ అందని పరిస్థితులు ఉన్నాయని,వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చక పోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సరిగా లేదని,రాష్ట్రంలోని ప్రజలకు, యువకులకు నచ్చిన విధంగా పరిపాలన అందించడానికి ప్రజల ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ అధికారం త్వరలో చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఏఎంసి చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, జిల్లా మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, చేగూర్ మాజీ పిఏసీఎస్ ఛైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మరెడ్డి,నాయకులు రాంబాల్ నాయక్, ఎమ్మె సత్యనారాయణ,మండల పరిధిలోని సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,ప్రస్తుత మరియు మాజీ వార్డు సభ్యులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన,వంట వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి శోభాయాత్ర

ముధోల్, సెప్టెంబర్ 04 (విజన్ ఆంధ్ర): శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. వేకువజామునే ఘోష్ వాయిద్యాలతో ప్రారంభమైన శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. పది ప్రాంతాల్లో శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, కృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఉట్టి కొట్టించే కార్యక్రమం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ఆకట్టుకునే వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్ర సందర్భంగా పలుచోట్ల గ్రామస్తులు విద్యార్థులకు ప్రసాదం, పండ్లు అందించడంతో పాటు టిఫిన్, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోధన్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ...



బోధన్, సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని 13వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ లంక రవి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతికుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల ఆర్థిక సహాయం పథకానికి లబ్ధి పొందిన పి.విజయ, డి. విజయ లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన సహాయంతో సొంతింటి కల నెరవేరే అవకాశం లభించిందని, ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు లబ్ధిదారులను అభినందిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాము, కౌన్సిలర్ జహీర్, నాయకులు చిరంజీవి, ప్రసాద్, కిషోర్, బోధన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారి నవీన్, పలువురు మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలన-ప్రజల విజయం...

**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు..**

**టీపీసీసీ అధికార ప్రతినిధి గంగాశంకర్**



బోధన్, సెప్టెంబర్04 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకున్న వెయ్యి రోజుల పాలన ప్రజల విజయమని టీపీసీసీ ప్రతినిధి గంగాశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని, ఈ 1000 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను మళ్ళీ నిలబెట్టిందని కొనియాడారు. 2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరాకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. రైతు పండించిన వరి దిగుబడి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు రాష్ట్రమంతా స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. మహిళలకు నాణ్యమైన ఇందిరా మహిళా చీరలు అందజేస్తున్నామన్నారు. నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి ఆదుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా, ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. 4.5 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టామన్నారు. నిరుద్యోగ యువతకు ఊరటనిస్తూ కేవలం 1000 రోజుల వ్యవధిలోనే 72,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానిదేనని గంగాశంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు దాము, నాగేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పాషా, కౌన్సిలర్లు ఆదినారాయణ, జహీర్, పౌల్, మీర్ గౌస్, సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం...

**- బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్..**

**కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల వైఫల్యంపై బీఆర్ఎస్ పార్టీ ధర్నా...**



బోధన్, సెప్టెంబర్ 04(విజన్ ఆంధ్ర)? : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమెర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గం రెంజల్ మండల కేంద్రంలో మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో షకీల్ పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో మహిళలను, సామాన్య ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయంతో పాటు మహిళలకు ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైందని ప్రశ్నించారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు ఉచితంగా ఇస్తామన్న స్కూటీల హామీని ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టిందని, మహిళలకు 2,500 రూపాయల ఫించన్లు ఇస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు 4,000 చొప్పున సహాయం అందిస్తామన్న చేయూత పథకం ప్రకటనలకే పరిమితమైందన్నారు. మహిళా సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రెంజల్ మండల అధ్యక్షులు భూమారెడ్డి, సర్పంచ్ తిరుపతి లలిత, నాయకులు హనుమాండ్లు, రఫీక్, నర్సింగ్ రావు, శ్రీ రామ్, నర్సన్న, సంజీవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలిచ్చి.. చేతులెత్తేసిన కాంగ్రెస్

**- ఆరు గ్యారంటీల అమలులో విఫలం**

**- ప్రజలను మభ్యపెడుతూ రాక్షస పాలన సాగిస్తోంది**

**- వంటావార్పు నిరసనలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

చేవెళ్ల, సెప్టెంబర్ 04 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీల అమలును గాలికొదిలేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన వరుస నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శంకర్‌పల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2,500, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రోజుకో మాట చెబుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోందని సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు ప్రజలు, రైతులు, మహిళలు పెద్దఎత్తున మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి దేశమల్ల ఆంజనేయులు, నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రామాగౌడ్, ఆలూర్ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, సర్పంచులు మల్లారెడ్డి, లక్ష్మీప్రసన్న శేఖర్, నరహరిరెడ్డి, మాజీ సర్పంచులు శేరి శివారెడ్డి, సులోచనా అంజన్‌గౌడ్, ఎన్ను జంగారెడ్డి, మైనార్టీ నాయకుడు మహ్మద్ జావెద్, బీఆర్ఎస్ నాయకులు దప్పు చందు, మల్లేష్, బేగరి అనిల్, తలారి యాదయ్య, బ్యాగరి నర్సింలు, శేరి రాజు, పాండు, విజయ్ భాస్కర్‌రెడ్డి, దండు సత్యం, శ్రీనివాస్‌గౌడ్, గోనె రాహుల్‌రెడ్డి, పూలపల్లి పృథ్వీరాజ్, ఆసిఫ్, బ్యాగరి సుదర్శన్, డాక్టర్ శ్రీనివాస్, ఎల్లన్న, రవికుమార్ (ఆర్కె) పాండుగౌడ్ మహిళా నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమం అభివృద్ధి పెద్దపీట ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం పార్టీ ఇన్చార్జి వినయ్ రెడ్డి..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 4 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండలం లోని ఫతేపూర్ గ్రామంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ప్రగతి తెలంగాణ వైపు వెయ్యి రోజుల ప్రజా పాలన ప్రయాణం. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ నిరసనకు ప్రజలే తగిన సమాధానం చెప్పాలి 10 సంవత్సరాల పాలనలో తెలంగాణను అప్పులమయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నిరసన చేసే నైతిక హక్కు లేదు బిఆర్ఎస్ పాలనలో ఏం చేశారు. ప్రజలే నిలదీయాలి ఇందిరమ్మ ఇల్లు ఊరూరా ఇచ్చాం డబుల్ బెడ్ రూం ఇల్లు ఇచ్చాం మీరు ఎక్కడ బిఆర్ఎస్. ను ప్రశ్నించాలి కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఉచిత బస్సు రేషన్ కార్డులు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం 72 వేల ఉద్యోగాలు ఇచ్చాం మహిళలను బస్సులకు యజమానులుగా చేశాం రాజకీయ ప్రయోజనాల కోసమే బిఆర్ఎస్ నిరసనలు 10 ఏళ్ల పాలనకు లెక్క చెప్పకుండా కాంగ్రెస్ పై విమర్శల. అని ప్రశ్నిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక హక్కు బిఆర్ఎస్ కు గాని కేటీఆర్ కు గాని లే దని ఉద్ఘటించారు. ఉచిత బస్సు ప్రయాణం రూ.500 కె గ్యాస్ సిలిండర్.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మహిళల పేరుతో ఇందిరమ్మ ఇల్లు ఆర్టీసీ బస్సులు మరియు పెట్రోల్ బంకుల యజమానులుగా మహిళ సంఘాలు స్వయం సహాయక సంఘాలతో బ్యాంకుల అనుసంధానం మరియు వడ్డీ లేని రుణాలు మహిళ సంక్షేమం మాత్రమే కాదు మహిళా ఆర్థిక సాధికారికతే లక్ష్యం. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు నాయకులు భారీగా పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో కుక్కలు కోతుల బెడద

## నివారించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని .బిజెపి. నేతల నిరసన..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో కుక్కలు కోతుల బెడద చాలా ఉ ండటంతో వీటితో ప్రజలు ఇబ్బందికరంగా ఉంది వెంటనే దీనికి సంబంధించిన మున్సిపల్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో చాలా కుక్కల కోతుల బెడద ఉందని అన్ని వార్డుల్లో చిన్నపిల్లలు వృద్ధులు పెద్దలు చిన్నపిల్లలు స్కూలుకు పోవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండటంతో పిల్లలను ఆడుకోనీయ కుండ బయట కు పంపడం లేదు గతంలో కూడా ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు ఇలా చేయడంపై ప్రజలకు చాలా ఇబ్బంది కి గురవుతున్న మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మరియు చెత్త బండ్లను అన్ని వార్డులో పంపడం లేదని కమిషనర్ మరియు చైర్మన్ గారికి విన్నవించగా అన్నిటిపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. మరియు అధికార పార్టీ వార్డ్ కౌన్సిలర్ వార్డులో 30 నుండి 40 ట్రిప్పుల మొరం పోస్తే బిజెపి వార్డులో రెండు మూడు ట్రిప్పుల మొరం పోస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో అందరూ కౌన్సిలర్లు సమానమే అని గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి వీడి అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధి చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు కౌన్సిలర్లు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ర్ వ్యాధులకు ప్రముఖ వైద్య నిపుణులచే అత్యాధునిక వైద్య పరికరాలతో



స్క్రీనింగ్ పరీక్షలు,నిర్వహించనున్నట్లు కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు ఈ క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నవారికి,తొర్రూరుమెడికల్,అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అవసరమైన మందులు ఉచితంగా, అందిస్తున్నారని కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాన్సర్ నిర్ధారణ వైద్య వైద్య శిబిరం ప్రారంభోత్సవ,కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు .డాక్టర్..కడియం .కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని,రెడ్డి,మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్. కుందూరు. రాజేందర్,రెడ్డితదితరులు,పాల్గొంటారని ఆయన తెలిపారు.

# తొర్రూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 6న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం

తొర్రూరు , సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్ లో తొర్రూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన హైదరాబాద్ కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్యశాల బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ , రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో డాక్టర్ నాళ్ల ప్రత్యూష,పర్యవేక్షణలోఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తొర్రూరు లయన్స్ క్లబ్ ప్రతినిధి, తెలంగాణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండలశాఖ అసోసియేట్ అధ్యక్షుడు మున్నూరు కోటయ్య, ఒక పత్రికాప్రకటనలోతెలిపారు. డివిజన్,కేంద్రంలోని,లయన్స్ భవన్ లో ఆదివారం ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం,నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . ఈ క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్ వ్యాధులకు ప్రముఖ వైద్య నిపుణులచే అత్యాధునిక వైద్య పరికరాలతో

స్క్రీనింగ్ పరీక్షలు,నిర్వహించనున్నట్లు కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు ఈ క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నవారికి,తొర్రూరుమెడికల్,అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అవసరమైన మందులు ఉచితంగా, అందిస్తున్నారని కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాన్సర్ నిర్ధారణ వైద్య వైద్య శిబిరం ప్రారంభోత్సవ,కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు .డాక్టర్..కడియం .కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని,రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్. కుందూరు. రాజేందర్,రెడ్డితదితరులు,పాల్గొంటారని ఆయన తెలిపారు.

# 1000 రోజుల మోసంపై రైతుల సమరభేరి

### పందిల్ల స్టేజీ వద్ద వంటావార్పు

### పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 4: హామీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమని బోయినపల్లి వినోద్ కుమార్,రైతుల కన్నీళ్లకు కారణమైన ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమంలో నిర్వహించారు.హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని,ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 1000 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, రైతు




వ్యతిరేక వైఖరిని ఎండగట్టారు.ఎన్నికల ముందు రైతులపై ప్రేమ ఒలకబోసిన కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా రోజుకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.రైతుబంధు, రైతుభరోసా, రుణమాఫీ, పంటలకు మద్దతు ధర, సాగునీరు, ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాలు వంటి అంశాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. మహిళలకు నెలకు 2,500, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు తులం బంగారం, కేసీఆర్ కిట్, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ఏమి చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు హామీల వర్షం.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాటల మాయాజాలం. ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన?" అని ప్రశ్నించారు.గౌరవెల్లి ప్రాజెక్టు దాదాపు 99 శాతం పనులు పూర్తయినప్పటికీ, మిగిలిన పనులను పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హుస్నాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారుల సందడి**

**విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 4 ;సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణల్లో ముస్తాబై సందడి చేశారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.శ్రీకృష్ణుడి వేషధారణలో విద్యార్థులు ఉట్టిని కొట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం నెలకొంది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు పండుగల విశిష్టతను తెలియజేయడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా తెలుసుకోవడం ఎంతో అవసరమని, పండుగల సందర్భంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### రమేష్ కు బిఆర్ఎస్ నేతల జన్మదిన శుభాకాంక్షలు..

కుకునూరుపల్లి, సెప్టెంబర్ 04,విజన్ ఆంధ్ర : బిఆర్టీయు మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు పేర్ల జన్మదినం సందర్భంగా శుక్రవారం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతుల ప్రశాంత్ ని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అనంతుల ప్రశాంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై గణేష్ బిగాల ఆధ్వర్యంలో వంట-వార్పు, సదస్సులు

నిజామాబాద్ సెప్టెంబర్04:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బిగాల గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ నేడు వంట-వార్పు కార్యక్రమం, సదస్సులు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్‌కు ప్రత్యామ్నాయంగా హామీలు, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు స్కూటీలు వంటి అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.

1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.



ప్రజా సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు, సిర్ప రాజు,మాజీ చీఫ్ ల్యూ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్, నాగారం నర్సింగ్ , నవీద్ ఇక్బాల్ ,జగత్ రెడ్డి, ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

లక్షెట్టిపేట సెప్టెంబర్ 04,( విజన్ ఆంధ్ర ) పట్టణంలోని బీట్ బజార్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం పట్టణ మహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘ నంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట పట్టణ మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు నరేందుల సాహితీ మాట్లాడుతూ... ప్రతి ఏటా వాసవి మాత ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటున్నామని, ఈ ఏడాది కూడా మహిళలందరి సహకారంతో వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. హిందూ ధర్మంలో అమ్మవారికి చేసే కుంకుమ పూజ అత్యంత శక్తివంతమైనదని, ఈ పూజలు ఆచరించడం ద్వారా మహిళలకు అఖండ సౌభాగ్యం కలుగుతుందని, ఆ సౌభాగ్యమే మహిళలకు శ్రీరామరక్ష అని ఆమె పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసి, భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు నరేందుల సాహితి, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల ఆరతి, కోశాధికారి కాసం స్వప్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల శరణ్య, గౌరవ సలహాదారులు చెట్ల రమ్య, ఉత్తూరి రజిత ఉపాధ్యక్షులు సామ లావణ్య, చిట్టు మల్ల విజయ, రావికంటి సుమలత, గుండ లతా శ్రీ, సిదురాల సోనీ, జైన ప్రవంతి, సామ జయ, ఆలయ కమిటీ సభ్యులు పలువురు సంఘం సభ్యులు, పెద్దసంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవతో గుత్పా, అలీసాగర్ ఆయకట్టుకు సాగునీటి విడుదలకు అనుమతి

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్ లో సంభాషించిన ఎమ్మెల్యే లు**

**- నీటి విడుదలకు అనుమతి..అధికారులకు ఆదేశం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా రైతులు**

నిజామాబాద్ సెప్టెంబర్04:( విజన్ ఆంధ్ర) :నిజామాబాద్ జిల్లాలోని గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చొరవతో నిజాంసాగర్ నుంచి గుత్పా, అలీసాగర్ లిఫ్ట్‌లకు నీటిని విడుదల చేసేందుకు శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో ప్రధానంగా వరి వంట సాగవుతుండగా, పంటలు కీలకమైన పొట్టదశలో ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల పరిధిలోని ఆయకట్టుకు నిజాంసాగర్ నుంచే



నీటిని విడుదల చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని మంత్రిని కోరారు.

అలీసాగర్, గుత్పా లిఫ్ట్‌లకు ప్రతి 10 రోజులకు ఒకసారి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పంటలకు అత్యంత కీలకమైన దశ కావడంతో తక్షణమే నీటి విడుదల చేపట్టాలని వారు మంత్రిని కోరారు.

వారి విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ఈ మేరకు అలీసాగర్ ఆయకట్టు పరిధిలోని సుమారు 48 వేల ఎకరాలకు, గుత్పా ఆయకట్టు పరిధిలోని సుమారు 35 వేల ఎకరాలకు కలిపి 83 వేల పైచిలుకు ఎకరాలకు ప్రయోజనం చేకూరేలా నీటిని విడుదల చేయనున్నారు.

రోజుకు 1,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి పంటకు అవసరమైన సమయంలో నీరు అందడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని భూపతి రెడ్డి తెలిపారు. గుత్పా, అలీసాగర్ ఆయకట్టు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్పందించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి విడుదలకు అనుమతి లభించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



# పొంగులేటి ఆనందం కోసం బీసీ ఆడబిడ్డను బలి చేశారు!

### కాంగ్రెస్‌కు బీసీలంటే ఎందుకింత వివక్ష?

### - బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్

కాటారం, సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర) : పొంగులేటి కోసం బీసీ ఆడబిడ్డను బలి పశువును చేశారని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జిల్లెల్ల శ్రీశైలం యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాటారం మండల కేంద్రంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఇంజమూరి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను రాజకీయంగా అణగదొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మంత్రి కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తొలగించడం బీసీలపై కాంగ్రెస్ వైఖరికి నిదర్శనమన్నారు. బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేసిన ఘనత బీజేపీదేనని పేర్కొన్నారు. జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించడంతో పాటు కేంద్ర మంత్రి వర్గంలో 27 శాతం బీసీలకు ప్రాతినిధ్యం కల్పించిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణలో బీసీలు రాజకీయంగా ఎదగాలని కోరుకునే పార్టీ బీజేపీ మాత్రమేనని, 2028లో తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేసే దిశగా పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించబడిన కొండా సురేఖకు తెలంగాణ బీసీ సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బీసీలంతా ఏకమై బీజేపీకి మద్దతుగా నిలవాలని శ్రీశైలం యాదవ్ కోరారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్, జిల్లా నాయకుడు దుర్గం తిరుపతి, ప్రధాన కార్యదర్శులు మంత్రి సునీల్, బొంతల రవి, ఉపాధ్యక్షుడు ఇంజమూరి సదానందం, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాపీ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

### - సంకరీ కృష్ణ, ఎలగం శ్రీనివాస్‌ను గెలిపించండి

### - ఆవుల కొమురయ్య

బెల్లంపల్లి, సెప్టెంబర్ 4 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి తాపీ సంఘం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే సంకరీ కృష్ణ, ఎలగం శ్రీనివాస్‌ను సంఘం ఎన్నికల్లో గెలిపించాలని తాపీ కార్మిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఆవుల కొమురయ్య కోరారు. అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న సంకరీ కృష్ణకు పడవ గుర్తుపై, ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న ఎలగం శ్రీనివాస్‌కు కొబ్బరికాయ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేసే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ నెల 6న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల అనంతరం అదే రోజు సాయంత్రం ఫలితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు.



# ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రత్యేక సమీక్ష..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్ అండ్ బి ఇరిగేషన్ పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే హారతిశారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని గుంతలు పడిన రహదారులను వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేసి పూడిచి వేయలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే మంజూరైన నూతన రోడ్ల పనులు ఎలాంటి జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో భాగంగా గుత్ప ఎత్తిపోతల పథకం కింద నీటి విడుదల అంశంపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ప్రస్తుతం ఎత్తిపోతల నుంచి సాగునీరు విడుదల చేయాలని సరిపడా నీటి లభ్యత ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ప్రభుత్వపరంగా తగిన



అనుమతులు ఉత్తర్వులు ఇప్పించి త్వరలోనె ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ నీటి విడుదల ద్వారా నియోజకవర్గ పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగులో ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో హామీలన్నీ బాకీలే: హరీశ్‌రావు...

బెల్లంపల్లి, సెప్టెంబర్ 4 విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బెల్లంపల్లి 13వ వార్డులో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హామీల అమలును డిమాండ్ చేస్తూ వంటా వార్పు చేపట్టారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు చేయూత పింఛన్లు, కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ కింద తులం బంగారం, రూ.500కే వంటగ్యాస్, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. 33 నెలలకు మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున రూ.82,500 బకాయిపడ్డారని, పింఛన్ల కింద లబ్ధిదారులకు రూ.66 వేల వరకు బకాయిలు ఉన్నాయని ఆరోపించారు.

హామీలను వెంటనే అమలు చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్



చేశారు. లేనిపక్షంలో మహిళలు, వృద్ధులు, వికలాంగుల తరఫున బీఆర్ఎస్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి

### - బెల్లంపల్లి సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ

బెల్లంపల్లి, సెప్టెంబర్ 4 విజన్ ఆంధ్ర : ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రితో చర్చించారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల మెరుగుదల, పట్టణాభివృద్ధి తదితర అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ప్రతిపాదించిన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు త్వరితగతిన అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం



దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది.

# 12వ వేజ్ బోర్డు వేతన సవరించాలనీ డిమాండ్

సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర)12 వ వేజ్ బోర్డు వేతన సవరణ డిమాండ్ లో బొగ్గు పెన్షన్ దారులకు కరువు భత్యం తో కూడిన 50% శాతం పెన్షన్ పెంచే డిమాండ్ ను కూడా పొందుపరచాలని జాతీయ కార్మిక సంఘాలకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు

గత 25 సంవత్సరాల కాలం నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ను కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ను పెంచే విధంగా 12 వ వేజ్ బోర్డు డిమాండ్ ల లో పొందుపరచాలని సింగరేణి లోని 5 జాతీయ కార్మిక సంఘాల నాయకులను ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ , ఎల్ఐసి కాలనీ మరియు ఐబీ ఏరియా లలోని సింగరేణి విశ్రాంత కార్మికులతో జరిగిన సమావేశంలో జాతీయ కార్మిక సంఘాలను డిమాండ్ చేశారు. అదే విధంగా అతితక్కువ పెన్షన్ పొందుతున్న బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 15 వేలు ఇచ్చే విధంగా వేతన సవరణ చర్చల్లో డిమాండ్ చేయాలని , సిపిఆర్ఎంఎస్ వైద్య సౌకర్యాలకు 8 లక్షలకు బదులు 25 లక్షలు చెల్లించే విధంగా చూడాలని , పెరిగిన గ్రాడ్యూటీ సీలింగ్ ను అధికారులకు మాదిరిగానే 2017 నుండే విశ్రాంత ఉద్యోగులకు చెల్లించే విధంగా కృషి చేయాలని యూనియన్ నాయకులను డిమాండ్



చేశారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణి లో జరిగే ఎన్నికలలో విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేదనే ఉద్దేశం తోటే బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను జాతీయ కార్మిక సంఘాల నాయకులు పట్టించుకోవడం లేదని సింగరేణి లో జరిగే రాబోయే యూనియన్ ఎన్నికలల్లో మాకు విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేకపోయినా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణి లో విధులు నిర్వహిస్తున్న మా కొడుకులు , మా అల్లుళ్లు మరియు మా కూతుర్లు దాదాపు సింగరేణి లో 15,16 వేల మంది విధులు నిర్వహిస్తున్నారనే విషయాన్ని జాతీయ కార్మిక సంఘాలు మరిచిపోకూడదు అని , విశ్రాంత ఉద్యోగుల బొగ్గు పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయని జాతీయ , ప్రాంతీయ కార్మిక సంఘాలను కోరారు లేనిపక్షంలో రాబోయే సింగరేణి ఎన్నికలల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తామని ఈ సమావేశం లో తీర్మానం చేశారు. అదే విధంగా ఈ నెల 09-09-2026 బుధవారం రోజున నస్పూర్ లోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో జరగనున్న విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో బొగ్గు పెన్షన్ దారులు ఎదురుకునే సమస్యల పైన వాటి పరిష్కారానికి పలు తీర్మానాలు చేసి పోరాటం చేయడానికి నిర్ణయించుకోవడం జరుగుతుందని ఈ సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. 09 తేదీ న ఉదయం 09 గంటల నుండి జరిగే విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాల్సిందిగా విశ్రాంత ఉద్యోగులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, ఉపాధ్యక్షులు ఎన్ సదాశివ చారి , ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, సలహాదారుడు హనుమంత రావు , నాయకులు ఇరుకుళ్ల జనార్ధన్ , సంగెం రాంచందర్ , బి జ్ఞాని , ఆర్ పర్వతాలు , ఎల్ ఐ సి కాలనీ రామ్ నగర్ కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మూర్ పట్టణంలోని శ్రీ నవనాథ సిద్దుల గుట్టపై నూతనంగా నిర్మించిన మంటపం..

ఆర్మూర్ ,సెప్టెంబర్ 4 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని శ్రీ నవనాథుల సిద్దుల గుట్టపై నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం నందు పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలు జరుపుకొనుటకు అన్ని సౌకర్యాతో ముస్తాబయింది అని మరియు కళ్యాణ మండపంలో వంటగది వంట పాత్రలు విశాలమైన డైనింగ్ హాల్ ఏర్పాటు చేయడం జరిగింది కావున సిద్దుల గుట్ట పైన దేవుని సన్నిధిలో వివాహాలు ఇతర శుభకార్యాలు చేసుకొని నవనాత సిద్దేశ్వరుని కృపకు పాత్రులు కావాలని నవనాథ సిద్దుల గుట్ట కమిటీ సభ్యులు ప్రజలు మరియు భక్తులను కోరారు.

## పేదల వైద్యానికి సీఎం సహాయనిధి అండ

### లబ్ధిదారులకు CMRF చెక్కులు అందజేసిన బొంగునూరి కిషోర్‌రెడ్డి

దుండిగల్, సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని 294వ డివిజన్ డబుల్ బెడ్‌రూమ్, డి.పోచంపల్లి ప్రాంతాలకు చెందిన పలువురు పేదలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రోటోకాల్ ఉ కోఆర్డినేషన్ వైస్ ఛైర్మన్ బొంగునూరి కిషోర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఫ్) ద్వారా శస్త్రచికిత్సలకు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.

ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో లబ్ధిదారులు గండిమైస్సమ్మ, అబ్దుల్ రెహమాన్, డి.పోచంపల్లి ఉమాకాంత్ (పంతులు)లకు జవీ=ఫ్ మంజూరు పత్రాలు, చెక్కులను కిషోర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని, అనారోగ్యంతో బాధపడుతున్న అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

కార్యక్రమంలో నర్సింహారెడ్డి, గంట శివారెడ్డి, లింగం గౌడ్,



తిరుపతిరెడ్డి, కృష్ణ, మహేష్‌తో పాటు టీవ్ బీకేఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ల గళం ఇక సంఘటితం.. ఐక్య పోరాటానికి నాంది

### ఫరూఖ్‌నగర్‌లో నూతన కమిటీ ఏర్పాటు.. మండలాల వారీగా బలోపేతం దిశగా అడుగులు

షాద్‌నగర్, విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 4: గ్రామస్థాయిలో కీలక బాధ్యతలు మోస్తున్న కారోబార్లు ఇక ఒంటరి పోరాటాలకు స్వస్తి పలికారు. తమ సమస్యలను సమష్టిగా ప్రభుత్వం ముందుంచేందుకు సంఘటిత శక్తిగా మారే దిశగా కీలక అడుగు వేశారు. శుక్రవారం షాద్‌నగర్ బ్లాక్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో ఫరూఖ్‌నగర్ మండల నూతన కారోబార్ల కమిటీని ఎన్నుకున్నారు.

ఒక్కటై.. ఒక్క గొంతుగా పోరాటం.

ఇన్నాళ్లు చెదురుమదురుగా వినిపించిన సమస్యలు ఇకపై ఒకే వేదికపై, ఒకే గొంతుగా ప్రభుత్వ పెద్దల చెవిన పడనున్నాయి. తమకు ఎదురవుతున్న ఇబ్బందులపై స్పష్టమైన విన్నపాలు అందించడంతో పాటు, పరిష్కారం లభించే వరకు నిరంతర పోరాటం సాగిస్తామని నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఐక్యతే తమ బలమని, అదే శాశ్వత పరిష్కార మార్గమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఫరూఖ్‌నగర్‌తో మొదలైన ఈ సంఘటిత ప్రయాణం ఇక్కడితో ఆగదు. షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు ఇది త్వరలో



విస్తరించనుంది. ఆయా మండలాల్లో సమావేశాలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేయడం, అనంతరం అన్ని మండలాల ప్రతినిధులతో డివిజన్ స్థాయి కమిటీని ఎన్నుకోవడం తదుపరి లక్ష్యంగా నిర్ణయించారు. ఫరూఖ్‌నగర్ మండల నూతన కమిటీ పగ్గాలు గంట్లవెల్లి కర్రోళ్ల వీరేందర్ చేపట్టారు. ఆయనకు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ, ఉపాధ్యక్షులుగా భీమారం కమ్మరి నరేష్‌చారి, మొగలిగిద్ద నర్సింలు, దేవునిపల్లి నరేష్‌గౌడ్, కృష్ణయ్య, కిషన్‌నగర్, చింతగూడెం సురేష్, కంసాన్‌పల్లి నరసింహులు, కమ్మదనం కుమార్, సరిత బుచ్చిగూడెం, శ్రీశైలం దుస్సల్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయా గ్రామాల కారోబార్ల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన బాధ్యతలు స్వీకరించిన సభ్యులను పలువురు అభినందించారు.

## నూతన కమిటీ సభ్యులకు సన్మానం

ముధోల్:04సెప్టెంబర్:విజన్ ఆంధ్ర మండల కేంద్రమైన ముధోల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులను మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన

మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మాలిక్ ఇద్రీజ్ ఖాన్, వంశీకృష్ణ, అబ్దుల్ అజీజ్, జనరల్ సెక్రెటరీగా రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోవింద్ పటేల్, విజయభారతి, నగరం మహిరాజ్, జై భీమ్, సెక్రటరీగా రామారావు, సాయినాథ్, పోతా రెడ్డి, పాషా, సభ్యులుగా విట్టల్, భోజందర్, సరోజ, లోలం మురళి తో ఎన్నుకోవడంతో పలువురిని సన్మానించారు. దీంతో మండల అధ్యక్షులు మాట్లాడుతూ .. కాంగ్రెస్ బలోపేతం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎజాజ్ ఉ ద్దీన్,నాయకులు సురేందర్ రెడ్డి,సాయినాథ్,గౌతమ్,రాజేందర్ రెడ్డి, మాక్దూమ్, శ్రీనివాస్ గౌడ్, విట్టల్ కాంబ్లె,సంజు,అభిద్, అఫ్రోజ్,, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాలకు గురైన బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

జన్నారం, సెప్టెంబర్ 04 (విజన్ ఆంధ్ర) : ప్రమాదా లకు గురైన పలువురు బాధితులను మాజీ ఎమ్మె ల్యే రేఖ శ్యామ్ నాయక్ పరామర్శించారు. జన్నా రం మండలంలోని తపాలపూర్ గ్రామానికి చెందిన మామిడి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఖానాపూర్ ని యోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ శుక్రవారంరోజున శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి ఆయననుపరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామా నికి చెందిన సినియర్ నాయకులు సుధాకర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి, ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న ఆయనను సైతం రేఖ శ్యామ్ నాయక్ వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో ఆమెతో పాటు మార్కెట్ కమిటీ మాజీ చై ర్మన్ ముత్యం సతీష్, మాజీ డైరెక్టర్ రజాక్, రవి నాయక్ తదితరులు వున్నారు.

## ముదిరాజ్ కుటుంబానికి 10 వేలు ఆర్థికసాయం



కొత్తకోట సెప్టెంబర్ 04 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామంలో శాంతన్న ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ముదిరాజ్ కుల సంఘం నుండి కానాయపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు దారమోని మహేష్ ముదిరాజ్ సహకారంతో 10 వేలు ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబానికి ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మృతునికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నార్నూర్,సెప్టెంబర్ 04(విజన్ ఆంధ్ర ): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నార్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు చౌహన్ గోవింద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రుల సమష్టి కృషితో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వెయ్యి రోజుల ప్రజాపాలన సందర్భంగా ప్రభుత్వ ప్రగతి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు హేమలత కర్మన్కార్ బ్రిజ్‌లాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అరికెల్ల దశరథ్, సర్పంచుల



సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్, మాజీ మండల అధ్యక్షుడు లోకండే దేవ్‌రావ్, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతారావు దుర్గే, ఉప సర్పంచ్ మహమ్మద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్, ఎస్సీ సెల్ సభ్యులు విట్టల్ ఈరాలే, మన్నె సంతోష్, కోరల మహేందర్, పీఏసీ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు దస్తగిరి, దాదేఅలీ, షేక్ హుస్సేన్, సత్తార్, శ్యాంసుందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లమల అందాలకు అక్షర రూపం సోమశిల గాన గంగ రేలారే ప్రసాద్ కలం నుంచి జాలువారిన ప్రకృతి గీతం నేడు పూర్తి పాట విడుదల

విజన్ ఆంధ్ర(04) హైదరాబాద్ : నల్లమల ప్రకృతి అందాలను, సోమశిల సోయగాలను అక్షరాల్లో అద్భుతంగా ఆవిష్కరిస్తూ ప్రముఖ యువ కవి, గాయకుడు రేలారే ప్రసాద్ రచించి, ఆలపించిన సోమశిల పూర్తి పాట నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది, బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఈ పాటను ఘనంగా విడుదల చేయనున్నారు, ప్రకృతి ఒడిలో పరవళ్లు తొక్కే గంగమ్మను, నల్లమల అందాలను తన హృదయంలో ఇమిడించు కొని రేలారే ప్రసాద్ ఈ గీతాన్ని రచించారు. ప్రకృతి ప్రేమ, పుడమిపై బాధ్యత, మనిషికి ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని తన సాహిత్యం, స్వరంలో ప్రతిబింబించారు, ఈ సందర్భంగా రేలారే ప్రసాద్ మాట్లాడుతూ. పుడమి ప్రకృతి మనకు ఎంతో ఇచ్చాయి. వాటిని కాపాడి, భావితరాలకు తిరిగి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు, ఇప్పటికే విడుదలైన సోమశిల ప్రోమో సాహిత్య, సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది, దీంతో పూర్తి పాటపై మరింత ఆసక్తి నెలకొంది, నేడు ప్రసాద్ ల్యాబ్‌లో జరిగే పాట విడుదల కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, సాహితీ వేత్తలు, కళాకారులు, సంగీతాభిమానులు హాజరు కానున్నారని రేలారే ప్రసాద్ తెలిపారు. సాహిత్య, సంగీత అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## కోడేరు మండలంలో లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

### సింగాయి పల్లి గ్రామంలో

కోడేరు సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జన్మాష్టమి సందర్భంగా ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి, శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



భజనలు, కీర్తనలు,బొడ్డెమ్మలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని సింగయి పల్లి గ్రామం తో పాటు పలు గ్రామాలలో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించి యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రిజర్వాయర్ కలకు భూసేకరణ బాట

**లక్ష్మీదేవిపల్లిలో కదిలిన పనులు.. 191 ఎకరాలకు గెజిట్ విడుదల**

**రూ.587 కోట్ల భూసేకరణ నిధులతో నిర్మాణానికి మరో అడుగు**

షాద్‌నగర్, విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 4 : ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియలో కీలక అడుగు పడింది. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన 191 ఎకరాల భూమికి సంబంధించి గెజిట్ నంబర్ 140 విడుదల కావడంతో ఈ ప్రాంత రైతాంగంలో ఆశలు చిగురించాయి. దీంతో రిజర్వాయర్ నిర్మాణం ఇక మాటలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చే దిశగా ముందుకు సాగుతోందని షాద్‌నగర్ జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

మాట నుంచి కార్యాచరణ వరకు..

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం షాద్‌నగర్ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష. గతంలో పలువురు పాలకులు, ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినా ప్రాజెక్టు ముందుకు సాగలేదని జేఏసీ నాయకులు అన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎన్నికల ముందు ఇచ్చిన



హామీ మేరకు రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి భూసేకరణ కోసం రూ.587 కోట్లు కేటాయించడం, తాజాగా 191 ఎకరాలకు గెజిట్ విడుదల కావడం రిజర్వాయర్ నిర్మాణంలో కీలక పరిణామమని వారు పేర్కొన్నారు.

రైతాంగానికి భరోసా.. ప్రాంతానికి భవిష్యత్

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటి భరోసా లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చే అవకాశం ఉందని జేఏసీ నాయకులు తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణం కేవలం ఒక ప్రాజెక్టు కాదని, ఈ ప్రాంత రైతాంగ భవిష్యత్‌తో ముడిపడి ఉన్న అంశమని అన్నారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ.. గతంలో రిజర్వాయర్ నిర్మాణంపై ఎన్నో హామీలు వచ్చినప్పటికీ అవి అమలుకు నోచుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం భూసేకరణకు నిధులు కేటాయించి, గెజిట్ విడుదల చేసే స్థాయికి ప్రక్రియను తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.

రిజర్వాయర్ ప్రాంతంలో జేఏసీ సందడి

గెజిట్ విడుదలైన నేపథ్యంలో షాద్‌నగర్ జేఏసీ నాయకులు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణానికి సహకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జనార్దన్, వంగూరి గంగిరెడ్డి, నర్సన్‌గౌడ్, కరుణాకర్, బాదేపల్లి సిద్ధార్థ, గొర్ల రాము, గడ్డం జంగయ్య, నర్సింలు, గణేష్, నక్క బాల్‌రాజ్, కృష్ణయ్య, మందారం నర్సింలు, పరంజ్యోతి, బి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా..

# మా సార్ -మా'స్టార్' ..!



తరగతిగదిలో అడుగు పెట్టగానే ఆయన కళ్లలోని కాంతి ఉషోదయ కాంతిలా ప్రసరిస్తుంది మాపై..
చిరునవ్వుతోనే పలకరిస్తూ చూపులతో జ్ఞానం చిలకరిస్తాడు..
తరగతిగదిఉత్సాహం రెట్టింపై అందరి ముఖాల్లో ఆశలు మొగ్గ తొడుగుతాయి. ఆరవవేలుతో అద్భుతాలు చేస్తూ నల్లబల్లకు తెల్లని రంగులద్దుతాడు..
సింగిడి పొడిచిన ఆకాశమంత అందంగా మారిపోతుంది మా తరగతిగది.. సింగిడిలో ఏడే రంగులు.. మా తరగతి గదిలో మాత్రం ఎన్నో రంగులు..
విజ్ఞానమనే గుర్రంపై ఎక్కించి వికాసం వైపు సవారీ చేయిస్తాడు..
తను ముందు వెనక మేం
తననే అనుకరిస్తూ
తననే అనుసరిస్తూ..
అనంత విశ్వాన్ని అర్థం చేసుకుంటూ..
అవరోధాల్ని అధిమిస్తూ..
అత్యున్నత శిఖరాలకు చేరుకుంటాం..
ధైర్యం గురువే..
మా ఆత్మ స్థైర్యం గురువే..!

– ప్రభాకర్ రెడ్డి, సైన్స్ టీచర్, జయశంకర్ భూపాలపల్లి
7569975383

# సద్దలోనిపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు

## శ్రీ స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకున్న సీఐ దంపతులు

మల్దకల్ సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శీను దంపతులు స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయానికి చేరుకున్న సీఐ దంపతులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పాండు స్వామి, ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ టంగుటూరి శీను మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో సద్దలోనిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, ఎస్సై కొండ శ్రీహరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్టేట్ టీచర్స్ యూనియన్ 80వ వసంతోత్సవాల గోడపత్రిక పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఏర్పడి 80 సంవత్సరాలు అయిన సందర్భంగా వసంతోత్సవాలను జరుపుకోవడం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ గోడ పత్రిక ను (పోస్టర్ ను ) ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
ప్రొఫెసర్ జయశంకర్, కాలోజి నారాయణరావు, మగ్దూం మొయినుద్దీన్,రాఘవాచారి, శ్యాంసుందర్రావు లాంటి మహామహులు పనిచేసిన ఉపాధ్యాయ సంఘం అయిన ఎస్టీయూ, కేవలం ఉపాధ్యాయ సమస్యలే కాకుండా విద్యా వ్యవస్థ అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని అన్నారు.

ఈనెల 27వ తారీఖున నాగోల్, హైదరాబాద్ నందు జరిగే సంఘ 80వ వసంత వేడుకలు ఘనంగా జరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జీ. వేణుగోపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి , నాయకులు వంట భాస్కర్, కిరణ్, నారాయణ రెడ్డి జిల్లా అధ్యక్షులు పులిపాటి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం. డి. యూనుస్ పాష, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శంకర్ నాయక్, జిల్లా ఆర్థిక కార్యదర్శి విజయభాస్కర్,చెన్నకేశవులు, వెంకటేష్, జయరాజు, శ్రీహరి, కిషోర్ చంద్ర, గౌరీ శంకర్, భీమన్న, అయూబ్,సురేందర్ రావు, నయూమ్, గణేష్ నాయక్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి చౌటకూర్ ఇంచార్జి తహసీల్దార్‌గా అనుదీప్

చౌటకూర్ సెప్టెంబర్ 04 విజన్ ఆంధ్ర : సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల ఇంచార్జి తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్ మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. గతంలో చౌటకూర్ తహసీల్దార్‌గా పనిచేసిన అనుభవంతో పాటు క్షేత్రస్థాయి రెవెన్యూ వ్యవహారాలపై ఉన్న పట్టు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ వివాదాల పరిష్కారంలో ఆయన చూపిన చొరవను గుర్తించిన ఉన్నతాధికారులు మరోసారి చౌటకూర్ మండల ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు.అనుదీప్ మళ్లీ బాధ్యతలు చేపట్టడంతో మండల పరిధిలో రెవెన్యూ సేవలు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా కొనసాగుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి పరిరక్షణలో కీలక పాత్ర**

గతంలో చౌటకూర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 1684లో సుమారు 16 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైన వ్యవహారంలో అనుదీప్ కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు తెలిపారు. అసైన్‌మెంట్ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపారు. మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ట్రైబల్ లా కాలేజీతో పాటు తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమైనట్లు సమాచారం.

ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణలో రైతులకు న్యాయం

ప్రతిష్టాత్మక రీజినల్ రింగ్ రోడ్ (===) భూసేకరణ ప్రక్రియలో భూములు కోల్పోతున్న రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా అధికారులతో సమన్వయం చేస్తూ అనుదీప్ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా రెవెన్యూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా ఆయన చొరవ చూపినట్లు స్థానికులు పేర్కొన్నారు.

**సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ భూ వివాదానికి పరిష్కారం**

సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాన్ని కూమూడోసారి చౌటకూర్ ఇంచార్జి తహసీల్దార్‌గా అనుదీప్



చౌటకూర్ సెప్టెంబర్ 04 విజన్ ఆంధ్ర : సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల ఇంచార్జి తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్ మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. గతంలో చౌటకూర్ తహసీల్దార్‌గా పనిచేసిన అనుభవంతో పాటు క్షేత్రస్థాయి రెవెన్యూ వ్యవహారాలపై ఉన్న పట్టు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ వివాదాల పరిష్కారంలో ఆయన చూపిన చొరవను గుర్తించిన ఉన్నతాధికారులు మరోసారి చౌటకూర్ మండల ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు.అనుదీప్ మళ్లీ బాధ్యతలు చేపట్టడంతో మండల పరిధిలో రెవెన్యూ సేవలు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా కొనసాగుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి పరిరక్షణలో కీలక పాత్ర**

గతంలో చౌటకూర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 1684లో సుమారు 16 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైన వ్యవహారంలో అనుదీప్ కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు తెలిపారు. అసైన్‌మెంట్ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపారు. మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ట్రైబల్ లా కాలేజీతో పాటు తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమైనట్లు సమాచారం.

**ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణలో రైతులకు న్యాయం**

ప్రతిష్టాత్మక రీజినల్ రింగ్ రోడ్ (===) భూసేకరణ ప్రక్రియలో భూములు కోల్పోతున్న రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా అధికారులతో సమన్వయం చేస్తూ అనుదీప్ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా రెవెన్యూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా ఆయన చొరవ చూపినట్లు స్థానికులు పేర్కొన్నారు.

**సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ భూ వివాదానికి పరిష్కారం**

సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాన్ని కూడా అనుదీప్ పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించారు. అప్పటి ఆర్డీవో పండు, సీఐ అనిల్‌కుమార్‌ల సహకారంతో సమస్యను శాంతియుతంగా పరిష్కరించారు. పట్టాదారు గోళ్ల మల్లేశంకు న్యాయబద్ధంగా పరిహారం అందేలా చర్యలు చేపట్టి వివాదాన్ని కొలిక్కి తీసుకువచ్చారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ సమస్యల పరిష్కారం, ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించడంలో అనుదీప్‌కు ఉన్న అనుభవం మండలానికి ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మూడోసారి చౌటకూర్ ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

డా అనుదీప్ పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించారు. అప్పటి ఆర్డీవో పండు, సీఐ అనిల్‌కుమార్‌ల సహకారంతో సమస్యను శాంతియుతంగా పరిష్కరించారు. పట్టాదారు గోళ్ల మల్లేశంకు న్యాయబద్ధంగా పరిహారం అందేలా చర్యలు చేపట్టి వివాదాన్ని కొలిక్కి తీసుకువచ్చారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ సమస్యల పరిష్కారం, ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించడంలో అనుదీప్‌కు ఉన్న అనుభవం మండలానికి ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మూడోసారి చౌటకూర్ ఇంచార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# విశ్వహిందూ పరిషత్ స్థాపన దివస్ మరియు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మక్తల్, సెప్టెంబర్ 4 విజన్ ఆంధ్ర : నారాయణపేట జిల్లా స్థానిక మక్తల్ పట్టణంలోని మక్తల్ ట్యాంక్ బండ్ నుండి చందాపూర్ వరకు ఇరువైపులా ఉన్న రోడ్డన గతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్గ్ గా నామకరణం చేయడం జరిగిందని, అలాగే వాసవి మాత చౌరస్తా నేతాజీ మార్గ్ మరియు అంబేద్కర్ చౌరస్తా మరియు బాలగంగాధర్ తిలక్ మార్గ్ నందు ఓంకార ధ్వజ విష్కరణ చేయడం జరిగింది.నారాయణపేట్ రోడ్డు నందు విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా స్థాపన దివస్ జరుపుకోవడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి నాడే విశ్వహిందూ పరిషత్ ని ఆవిర్భవించడం జరిగిందని,విశ్వహిందూ పరిషత్ అనేక కార్యక్రమాలు తీసుకొని హిందువులలో చైతన్యం చేస్తూ హిందూ జాగృతికి అహర్నిశలు శ్రమిస్తుందని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే. సత్యనారాయణ గౌడ్ అన్నారు. రామ మందిరం అయోధ్య శ్రీకృష్ణ దేవాలయం తిరుమల తిరుపతి దేవాలయం రక్షణకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ గౌరవాధ్యక్షులు జుట్ల హనుమంతు, పట్టణ మల్లికార్జునరావు, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, పరుశరం, తదితరులు పాల్గొన్నారు.

# సిజినల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలని ,ఏ ఎన్ యం, సంధ్యారాణి,

లింగాపూర్ సెప్టెంబర్ 4(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని ఎల్లపట్టార్ గ్రామంలోఫ్రైడే డ్రైడే నిర్వహించిన ఏ ఎన్ యం సంధ్యారాణి సిజినల్ వ్యాధులు పట్ల అప్రమతంగా ఉండాలనిపేర్కొన్నారు.డ్రైడే ఫ్రైడే కార్యక్రమం లో భాగంగా ఎల్లపట్టార్ గ్రామంలో ప్రతి వార్డులో సందర్శించి ఇంటింటికి వెళ్ళి నిల్వ ఉన్న నీటిని తొలగించి గ్రామస్తులతో .ఆమె ఈ సందర్భంగామాట్లాడుతు రబ్బర్ టైర్ లాల్లో కుండలాల్లోడ్రమ్ లాల్లో నిల్వ ఉన్నా నీటితో దోమలు గుడ్లు పెటే అవకాశం ఉంటుందని అందువల్ల డేయోరియా మల్లెరియా,లాంటి పలు వ్యాధులు వ్యాపిస్తాయాని అన్నారు ఈ కార్యక్రమం లో,ఆశ వర్కర్,సునీత,అంజనీ బాయి,గ్రామస్తులు పాల్గొన్నారు.



# దొడ్లపల్లిలో ఘనంగా ఈధమ్మ తల్లి, మాంధాతల విగ్రహ ప్రతిష్ఠాపన

**-ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు రూ.1.10 లక్షల విరాళం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



చారకొండ,సెప్టెంబర్ 4(విజన్ ఆంధ్ర) : చారకొండ మండలం జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్లపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఈధమ్మ తల్లి,మాంధాతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ మహోత్సవానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కోసం రూ. 1,10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.
ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మికతకు ఆలయాలు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు,ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈధమ్మ తల్లిని ప్రార్థించినట్లు చెప్పారు. ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.
కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్,ఉప సర్పంచ్ మధు, మాజీ ఉప సర్పంచ్ మాధవ రెడ్డి, వార్డు సభ్యులు నరేష్, బాషా, సీనియర్ నాయకులు సిరాజ్,ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణతో పాటు భక్తులు, గ్రామస్తులు,స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ పోస్టర్లు విడుదల చేసిన టీజీఈజెఏసి



మంచిర్యాల్ టౌ న్ సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర)తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీజీఈ జెసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు మరియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 10 రోజున చలో హైదరాబాద్ కార్యక్రమం ను విజయవంతం చేయడానికి టిజిఈ జెఏసి మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మరియు సెక్రెటరీ జనరల్ శ్రీమతి వనజా రెడ్డి ఆధ్వర్యం లో టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించి చలో హైదరాబాద్ పోస్టర్లు విడుదల చేశారు టీజీఈ జేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సెప్టెంబర్ 10వ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం ను విజయవంతం చేయడానికి మంచిర్యాల జిల్లా నుంచి 5 వేల ఉద్యోగులు తక్కువ కాకుండా జిల్లా చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మికుల పెన్షన్ సమస్యలను పరిష్కారం కొరకు మంచిర్యాల నుంచి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ సనాహకు సమావేశంలో కో–చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు డిప్యూటీ సెక్రటరీ జనరల్ బొడ్డు శ్రావణ్ కుమార్, అత్తే సుధాకర్ వైస్ చైర్మన్ సూరినేని గంగాధర్, నాగుల గోపాల్ సెక్రటరీలు నడిమెట్ల సత్యనారాయణ, తంగళ్ళపల్లి తిరుపతి, ఎస్.ప్రభు మరియు టీజీవో,టీఎన్జీఓ, నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు నాయకులు మరియు జిల్లా లోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# హామీలు గాలికి.. సంక్షేమ పథకాలు నిర్వీర్యం

**- మహిళలు, వృద్ధులు, దివ్యాంగులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కడ్తాల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు నిరసన**

కడ్తాల్, సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర): ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తోందని మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై వంటా వార్పు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజిని సాయిచంద్, దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదన్నారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేద కుటుంబాలకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను, గర్భిణులకు ఉపయోగపడిన కేసీఆర్ కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. కాలేజీలకు వెళ్లే విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి, ఉన్న పెన్షన్లను కూడా సకాలంలో అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే కడ్తాల్ నుంచే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ జడ్పీటీసీ విజిత రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, సర్పంచులు శీను నాయక్, చిట్టి రమేష్, మాజీ సర్పంచులు లక్ష్మీనరసింహారెడ్డి, తులసిరామ్ నాయక్, శ్వేత, భూనాథ్, సులోచన, సాయిలు, యాదయ్య, భాగ్యమ్మ, జంగయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటాలజిస్ట్స్ 32వ వార్షిక జాతీయ సదస్సును

ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటాలజిస్ట్స్ 32వ వార్షిక జాతీయ సదస్సును హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో శుక్రవారం సాయంత్రం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఓరల్ ఇంప్లాంటాలజీ ప్రస్తుతం ఆధునిక దంత వైద్యంలో కీలక భాగంగా మారిందని, కోల్పోయిన దంతాలను భర్తీ చేయడానికే పరిమితం కాకుండా రోగుల నమిలే సామర్థ్యం, సౌందర్యం, ఆత్మవిశ్వాసం, జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఇంప్లాంట్ డెంటిస్ట్రీ ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ దంత వైద్య సేవలను విస్తరిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సుమారు 50 మంది డెంటల్ డాక్టర్లను నియమిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. దేశంలో, రాష్ట్రంలో ఓరల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో నివారణ, ముందస్తు గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఓరల్ హెల్త్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు డెంటల్ డాక్టర్లు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# కొరివి కృష్ణస్వామి జయంతి వేడుకలు ఘనం

**- ముఖ్యంగా ముదిరాజ్ సమాజ ఔన్నత్యం, ఆర్థిక, సామాజిక**

జహీరాబాద్ టౌన్, సెప్టెంబర్ 4:జహీరాబాద్ పట్టణంలోని 7వ వార్డులో గల ముదిరాజ్ భవన్‌లో కొరివి కృష్ణస్వామి జయంతి వేడుకలను తాలూకా, పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

హైదరాబాద్ తొలి మేయర్‌గా పనిచేసిన కొరివి కృష్ణస్వామి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష సేవలందించారని నాయకులు కొనియాడారు. ముఖ్యంగా ముదిరాజ్ సమాజ ఔన్నత్యం, ఆర్థిక, సామాజిక వికాసం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. పత్రికా సంపాదకుడిగా సైతం ప్రజా చైతన్యానికి పాటుపడ్డారని గుర్తుచేశారు.తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ.. కొరివి కృష్ణస్వామి తన జీవితాన్ని సమాజ అభివృద్ధికి అంకితం చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ అధ్యక్షుడు రమేష్, పట్లోల గోపాల్, హోతీ (కె) అధ్యక్షుడు బోయిని అడివన్న, పట్టణ కార్యదర్శి మహేష్ ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ పత్రికా సలహాదారు బొల్లరి శేఖర్,



గడి ముదిరాజ్ అధ్యక్షుడు నర్సిములు, పస్తాపూర్ ముదిరాజ్ అధ్యక్షుడు తుకారాం, శాంతినగర్ ముదిరాజ్ అధ్యక్షుడు ప్రవీణ్, కోహీర్ ముదిరాజ్ కార్యదర్శి షికారీ శ్రీను పాల్గొన్నారు.

అలాగే ఆకాష్, విశ్వనాథ్, ఎక్కాలి శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, పాండు రాజ్గిరి, కే. గోపాల్, మల్లేష్, ఇటకేపల్లి మల్లేష్, మహిపాల్, ఖానాపూర్ దీపక్ ముదిరాజ్, కే. కృష్ణ, బోయిని మల్లేష్, బోయిని వినోద్, సుభాష్, నవీన్, మేకలి నవీన్, హైదరాబాద్ సాయి ముదిరాజ్, అర్జున్ ముదిరాజ్, ఖానాపూర్ మల్లేష్, శంకర్ (ఆర్టీసీ), లింగమయ్య, విట్టల్ హుగ్గెల్లి, అశోక్, నరేష్ గడి, జనార్దన్ (అడ్వకేట్), బొల్లరి మొగులయ్య, హరీష్, అశోక్ ముదిరాజ్, రాజు రంజోల్, వెంకట్, సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గరుడాంజనేయ క్షేత్రం..

**రెండో రోజు యాగానికి పోటెత్తిన భక్తులు**

**- అంజనాద్రిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పం..**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

నంగునూర్ మండలం సెప్టెంబర్ 04 విజన్ ఆంధ్రసిద్దిపేట జిల్లా కొండపాక మండలం బంధారం, నంగునూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామ శివార్లలోని ప్రాచీన శ్రీ గరుడాంజనేయ స్వామి ఆలయంలో సర్పసూక్తం, మన్యుసూక్తం యాగాలు రెండో రోజు కూడా వైభవంగా కొనసాగాయి. ఆలయ అభివృద్ధితో పాటు పరిసర ప్రాంత ప్రజల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు బెజగం నర్మదా--రవీంద్ర ప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు, యజ్ఞహోమ కార్యక్రమాలు నిర్వహించారు.

యాగ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గరుడాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. యాగశాలలో వేద మంత్రోచ్చారణల మధ్య హోమ కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక



వాతావరణంతో నిండిపోయింది.

ఈ సందర్భంగా శ్రీ సాయి గణేష్ శర్మ అవధాని మాట్లాడుతూ.. గరుడాంజనేయ స్వామి ఆలయానికి ఉన్న ప్రాచీన, చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రత్యేక యాగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పరిసర ప్రాంతాన్ని అంజనాద్రి గా నామకరణం చేసి, భవిష్యత్‌లో మహా ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉందన్నారు.పూర్వకాలం నుంచే ఈ ప్రాంతంలో అనేకమంది మహర్షులు సంచరించారని, యజ్ఞయాగాదులు, పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు వేద పండితులు పేర్కొంటున్నారని తెలిపారు. గరుడాంజనేయ స్వామి ఆలయానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను ప్రజలకు మరింతగా పరిచయం చేయడంతో పాటు, ఈ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఆలయ ధర్మకర్తలు బెజగం నర్మదా--రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రెండో రోజు యాగ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. యాగ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు ఆసక్తి చూపారు.

# 12వ వేజ్ బోర్డు వేతన సవరించాలనీ డిమాండ్

**- సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం**

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 4 (విజన్ ఆంధ్ర)12 వ వేజ్ బోర్డు వేతన సవరణ డిమాండ్ లో బొగ్గు పెన్షన్ దారులకు కరువు భత్యం తో కూడిన 50% శాతం పెన్షన్ పెంచే డిమాండ్ ను కూడా పొందుపరచాలని జాతీయ కార్మిక సంఘాలకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు

గత 25 సంవత్సరాల కాలం నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ను కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ను పెంచే విధంగా 12 వ వేజ్ బోర్డు డిమాండ్ ల లో పొందుపరచాలని సింగరేణి లోని 5 జాతీయ కార్మిక సంఘాల నాయకులను ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ , ఎల్ఐసి కాలనీ మరియు ఐబీ ఏరియా లలోని సింగరేణి విశ్రాంత కార్మికులతో జరిగిన సమావేశంలో జాతీయ కార్మిక సంఘాలను డిమాండ్ చేశారు. అదే విధంగా అతితక్కువ పెన్షన్ పొందుతున్న బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 15 వేలు ఇచ్చే విధంగా వేతన సవరణ చర్చల్లో డిమాండ్ చేయాలని , సిపిఆర్ఎంఎస్ వైద్య సౌకర్యాలకు 8 లక్షలకు బదులు 25 లక్షలు చెల్లించే విధంగా చూడాలని , పెరిగిన గ్రాడ్యుటీ సీలింగ్ ను అధికారులకు మాదిరిగానే 2017 నుండే విశ్రాంత ఉద్యోగులకు చెల్లించే విధంగా కృషి చేయాలని యూనియన్ నాయకులను డిమాండ్



చేశారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణి లో జరిగే ఎన్నికలలో విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేదనే ఉద్దేశం తోటే బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను జాతీయ కార్మిక సంఘాల నాయకులు పట్టించుకోవడం లేదని సింగరేణి లో జరిగే రాబోయే యూనియన్ ఎన్నికలల్లో మాకు విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేకపోయినా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణి లో విధులు నిర్వహిస్తున్న మా కొడుకులు , మా అల్లుళ్లు మరియు మా కూతుర్లు దాదాపు సింగరేణి లో 15,16 వేల మంది విధులు నిర్వహిస్తున్నారనే విషయాన్ని జాతీయ కార్మిక సంఘాలు మరిచిపోకూడదు అని , విశ్రాంత ఉద్యోగుల బొగ్గు పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయని జాతీయ , ప్రాంతీయ కార్మిక సంఘాలను కోరారు లేనిపక్షంలో రాబోయే సింగరేణి ఎన్నికలల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తామని ఈ సమావేశం లో తీర్మానం చేశారు. అదే విధంగా ఈ నెల 09-09-2026 బుధవారం రోజున నస్పూర్ లోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో జరగనున్న విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో బొగ్గు పెన్షన్ దారులు ఎదురుకునే సమస్యల పైన వాటి పరిష్కారానికి పలు తీర్మనాలు చేసి పోరాటం చేయడానికి నిర్ణయించుకోవడం జరుగుతుందని ఈ సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. 09 తేదీ న ఉదయం 09 గంటల నుండి జరిగే విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాల్సిందిగా విశ్రాంత ఉద్యోగులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, ఉపాధ్యక్షులు ఎన్ సదాశివ చారి , ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, సలహాదారుడు హనుమంత రావు , నాయకులు ఇరుకుళ్ల జనార్దన్ , సంగెం రాంచందర్ , బి జ్ఞాని , ఆర్ పర్వతాలు , ఎల్ ఐ సి కాలనీ రామ్ నగర్ కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు కొండంత...అమలు శూన్యం**

**- వంటవార్పు చేసి నిరసన వ్యక్తం చేసిన రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసిఆర్,బిఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.**

సంగారెడ్డి /రాయికోడ్ సెప్టెంబర్ 04(విజన్ ఆంధ్ర ):కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని, ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ఆధ్వర్యంలో మహిళలు వంట వార్పుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ నాయకులు వివరించారు.ఎన్నికల సమయంలో అనేక డిక్లరేషన్ లు ఇచ్చి మహిళలను,రైతులకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నిలువునా మోసం చేసిందని విమర్శించారు.రైతులు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రూ.2 లక్షల రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆ హామీని కూడా నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అందిన రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు కనీసం పది గంటల పాటు కూడా నిరంతర విద్యుత్ అందని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని బోగస్‌గా మార్చిందని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. మద్దతు ధర కోసం రైతులు ఎదురుచూస్తుంటే, పంటల కొనుగోలు కేంద్రాల విషయంలో కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. వర్షాలు, తుఫాన్లు, ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులకు సకాలంలో పంటల బీమా పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రైతులకు ఒరిగిందేమీ లేదని.. హామీలు మాత్రం కొండంత, అమలు మాత్రం శూన్యమని విమర్శించారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికీ రాజీపడదని, అన్నదాతలకు అండగా నిలిచి వారి హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రైతు ప్రయోజనాలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్,సీనియర్ నాయకులు పైతర సాయి కుమార్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్,ప్రధాన కార్యదర్శి శంకర్,సుంకే రమేష్,శివాజీ రావు,అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,గొల్ల నర్సింలు,గ్రామ సర్పంచ్ తుకారాం,కాశీ బస్వరాజ్ పటేల్,షబానాజ్ మహబూబ్ పటేల్,ఉప సర్పంచ్ శివకుమార్,యూత్ అధ్యక్షులు అంజి,సోషల్ మీడియా వారియర్స్ శివశంకర్ యాదవ్,సల్మాన్ ఖాన్ వివిధ మండలాల మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన డిప్యూటీ ఆర్ఎం,ఓ ను కలిసిన ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 04(విజన్ ఆంధ్ర ): ఆదిలాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (౦+ూ౩ఐ) టిజిఎస్ఆర్టిసీ రీజనల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఆర్ఎం మల్లేశం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజనల్ కమిటీ ఆదిలాబాద్ డిపో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు,ఉద్యోగుల సమస్యలు భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సంక్షిప్తంగా చర్చించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు జాదవ్ శంభు,సాంబశివ, రీజనల్ కోశాధికారి చందల వెంకటేష్, ఆదిలాబాద్ డిపో సెక్రటరీ బడుగు గంగయ్య,బిరుదు,ప్రసాద్,తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యం

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల అభివృద్ధి**

**లిసూరారం అభివృద్ధికి రూ.2 కోట్ల 4 లక్షల**

**తో మౌలిక వసతుల కల్పనలి**

**పనులకు శంకుస్థాపన చేసిన ఎం.పి.డి.కె.అరుణ**

**- పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్‌నగర్ : సూరారం గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని మహబూబ్‌నగర్ ఎంపీ డి కె.అరుణ అన్నారు. బాలానగర్ మండలం సూరారం గ్రామ పంచాయతీలో రూ.2 కోట్ల 4 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి శుక్రవారం ఎంపీ డీకే అరుణ శంకుస్థాపన చేశారు. అనంతరం వి-గార్డ్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన సూరారం ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎం.పి డి. కె అరుణ మాట్లాడుతూ, పార్టీలు వేరైనా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులంతా కలిసి పనిచేస్తున్నామని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని 20 గ్రామాలను హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.5 గ్రామాలకు దాదాపు 7 కోట్ల 72 లక్షల నిధులు హెచ్చు ఎం .డి. ఏ ద్వారా తీసుకు వచ్చారని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని అభినందించారు.గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే త్రాగు నీరు,లైటింగ్,డ్రైనేజీ,పరిశుభ్రత ముఖ్యం అన్నారు.

. సూరారం గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచి, ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

శిథిలావస్థకు చేరిన సూరారం ప్రాథమిక పాఠశాల భవనం స్థానంలో వి-గార్డ్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో నూతన భవనాన్ని నిర్మించినట్లు ఎంపీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని



అన్నారు. వి.బి.జి.ఆర్.ఎం.జి. చట్టం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలు, అంగన్‌వాడీలు, గ్రామ పంచాయతీ భవనాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని చెప్పారు.

గ్రామాల్లో తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని, దీనిపై కలెక్టర్ ఉన్నతాధికారులను పంపించి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, సూరారం గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.2 కోట్ల 4 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులు చేపట్టి గ్రామ మౌలిక వసతులను మెరుగుపరుస్తామని చెప్పారు.

గతంలో సూరారం గ్రామం జడ్చర్ల నియోజకవర్గంలో ఉందా, షాద్‌నగర్ పరిధిలో ఉందా అనే అయోమయం ఉండేదని, దీంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని తెలిపారు. గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఎంపీ డీకే అరుణను సూరారం గ్రామానికి రావాలని కోరినట్లు చెప్పారు.

బాలానగర్ మండలానికి జవహర్ నవోదయ విద్యాలయం రావడానికి ఎంపీ డీకే అరుణ కృషి కీలకమని అన్నారు. విద్యాలయం కోసం సుమారు 20 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, భూమిని అప్పగించే ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

హెచ్ఎండీఏ పరిధిలోకి నవాబ్ పేట,బాలానగర్ మండలాల నుండి వచ్చిన 20 గ్రామాల అభివృద్ధికి దశలవారీగా నిధులు తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తొలి దశలో ఐదు గ్రామాలకు నిధులు మంజూరయ్యాయని, , నందారం గ్రామానికి రూ.ఒక కోటి 20 లక్షలు,బాలానగర్ మండలానికి 2 కోట్లు, మోదంపల్లి కి రూ.ఒక కోటి 41 లక్షలు గుండేడ్ గ్రామానికి రూ.1 కోటి 10 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు వివరించారు. 5 గ్రామాలకు నిధులు మంజూరు మొదటి దశలో అయినవి,

మిగిలిన 15 గ్రామాలకు కూడా దశలవారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఆగిపోయిన కొన్ని

రోడ్లు, ఆర్థిక శాఖ నుండి నిధులు ఇప్పిస్తాననీ,పూర్తి చేస్తానని, ఈ రోడ్డు డబుల్ రోడ్డు మంజూరు అయిందని అన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

బాలానగర్ మండలంలో యంగ్ ఇండియా స్కూల్‌తో పాటు నవోదయ విద్యాలయం అందుబాటులోకి వస్తే విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

సూరారం గ్రామాన్ని ర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాం

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, సూరారం గ్రామ పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. హెచ్ఎండీఏ నుంచి ఒక గ్రామ పంచాయతీకి రూ.2.04 కోట్ల నిధులు మంజూరు కావడం అభినందనీయమన్నారు.

మంజూరైన నిధులతో చేపట్టే సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రణాళికాబద్ధంగా, అత్యంత నాణ్యతతో పూర్తి చేయాలని సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతతో పూర్తయితే సూరారం గ్రామ పంచాయతీని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.

గ్రామ సర్పంచ్ ప్రస్తావించిన చెక్‌డ్యామ్‌లు, ట్రాక్టర్ల అవసరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్యక్రమంలో బాలానగర్ మార్కెట్ చైర్మన్, గుమ్మల అశ్వినీ, సూరారం గ్రామ సర్పంచ్ యాదమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని గెలిచిన 'అనంతారం' కెరటం




- ఉస్మానియా మెడికల్ కాలేజీలో యశ్వంత్‌కు ఎంబీబీఎస్ సీటు
- సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో హర్షాతిరేకాలు
- నీట్‌లో ప్రతిభ చాటిన సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థి
- అంబేద్కర్ ఆశయాలకు నిలువెత్తు రూపం: బహుజన నేతల అభినందనలు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 4 ( విజన్ ఆంధ్ర ): ఆర్థిక ఇబ్బందులు ఆ నిరుపేద విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేకపోయాయి. రెక్కాడితే గాని డొక్కాడని సాధారణ కుటుంబ నేపథ్యం ఆయన లక్ష్యానికి అడ్డుకట్ట వేయలేకపోయింది. పట్టుదలే పెట్టుబడిగా, శ్రమే ఆయుధంగా చదివి.. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి సరికొత్త రికార్డు సృష్టించాడు. పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన భీంపంగి యశ్వంత్ జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎస్సీ-2 కేటగిరీ (=శీశ్రీశ్రీ చీశీ: 4208102099) లో హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉచిత కౌన్సిలింగ్ ద్వారా సీటు కైవసం చేసుకున్నారు. సాధారణ కుటుంబం నుండి వచ్చి, ఎటువంటి కార్పొరేట్ హంగులు లేకుండానే ఈ ఘనత సాధించడం విశేషం. యశ్వంత్ సాధించిన ఈ విజయం నేటి గ్రామీణ ప్రాంత యువతకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది.

**అంబేద్కరిజానికి నిలువెత్తు నిదర్శనం:**

యశ్వంత్ సాధించిన ఘన విజయం పట్ల బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల బాబురావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన యశ్వంత్ నివాసానికి వెళ్లి, విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులను, గురువులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. "బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించిన విధంగా కేవలం విద్య ద్వారానే బహుజన బిడ్డల అభివృద్ధి సాధ్యమని యశ్వంత్ నిరూపించారు" అని కొనియాడారు. పేదరికంలో ఉన్నప్పటికీ కొడుకును ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రుల శ్రమ ఎంతో గొప్పదన్నారు. యశ్వంత్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు సాధించడంతో అనంతారం గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు యశ్వంత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




# అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం

లక్షెట్టిపేట సెప్టెంబర్ 04( విజన్ ఆంధ్ర) సమాజంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించి,మండలంలోని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, పెన్షన్స్, రైతు భరోసా, పారిశ్రామిక విధానం, విద్య, వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యత ఏ రాష్ట్రంలో కూడా లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా పని చేస్తుందన్నారు. ప్రతి పక్షాల అనవసర మాటలు పట్టించుకునే స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం లేదన్నారు. ప్రజా పాలనకు మేము కట్టుబడి ఉన్నామని వివరించారు. మాకు ప్రజల దీవెనేలే ముఖ్యమని, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్ని నిధులు అయినా కేటాయించి అభివృద్ధి చేస్తారని వివరించారు. అంతకుముందు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు,రియల్ ఎస్టేట్ వ్యాపారి నరేందుల సతీష్, మూల కిషన్ గౌడ్ కుటుంబాల నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పలు రకాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం చందారంలో మాజీ ఏంపీపీ అన్నం మంగ చిన్నన్న,తాజా మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య కుటుంబాలను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు,కౌన్సిలర్లు రాయలింగు, రాజేంద్ర ప్రసాద్,బిరుదుల సత్యనారాయణ,గుల్లకోట సర్పంచ్ దేవమ్మ భీమయ్య, ఉప సర్పంచ్ భూపెల్లి మల్లేష్,నాయకులు పెరుగు తిరుపతి,మినుముల శాంతి కుమార్,రంజిత్ సింగ్,అమీర్,గౌస్,రషీద్,తొగరు రాజు,దమ్మ సునీల్,దండేపల్లి మాజీ ఏంపీపీ గడ్డం శ్రీనివాస్,వైస్ ఏంపీపీ ఆకుల రాజేందర్,కొండ నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగన్న గౌడుకు జాన్సన్ నాయక్ పరామర్శ

జన్నారం, సెప్టెంబర్ 04 (విజన్ ఆంధ్ర) : ప్రెస్ క్లబ్ అధ్యక్షులైన గాజుల లింగన్న గౌడును బీఆర్ ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ పరామర్శించారు. ఇ టీవల కంటికి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జన్నారం ప్రెస్ క్లబ్ అ ధ్యక్షులు గాజుల లింగన్న గౌడును శుక్రవారం రోజు న బీఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇం చార్జ్ బుక్య జాన్సన్ నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తె లుసుకుని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు గుర్రం రాజారాం రెడ్డి, సులువ జనార్దన్, ఫజల్ ఖాన్, షెట్ పెల్లి సత్యం, జాడి గాంగధర్, సాయిని ప్రసాద్ నేత, కామన్‌పల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్, ఉప సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకురాలు ఈశ్వర బాయి, దేవయ్య, ప్రేమ్ సాగర్ ఉన్నారు.

# షాద్‌నగర్ బస్టాండ్ ఆదాయంలో టాప్.. వసతుల్లో ఫ్లాప్

అందాల్సిన కనీస సదుపాయాలు కరువయ్యాయి.

ప్రధాన సమస్యలు వెయిటింగ్ హాల్‌లో కుర్చీల కొరత.. వృద్ధులు, మహిళలు గంటల తరబడి నిల్చోవాల్సిన దుస్థితి,తాగునీటి వసతి అంతంతమాత్రం.. ఎండాకాలంలో మరింత ఇబ్బంది,పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం.. చెత్తాచెదారం, మరుగుదొడ్ల నిర్వహణ లోపం తీవ్రత ఉందన్నారు.

ఖర్చు ఎంత? లెక్క చెప్పాలి.

అద్దెల ద్వారా వచ్చే ఆదాయం ఎంత? నిర్వహణ, మరమ్మతులు, పారిశుద్ధ్యానికి ఎంత ఖర్చు చేస్తున్నారు? అన్న వివరాలు అధికారులు బహిర్గతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఆదాయానికి తగ్గట్టు వసతులు కల్పించాలి. కేవలం రాబడి కేంద్రంగా కాకుండా, సేవా కేంద్రంగా బస్టాండ్‌ను తీర్చిదిద్దాలని కోరుతున్నారు.

# నీ ట్‌లో ప్రతిభ చాటిన ఇలేగాం గ్రామ యువకుడు..

**- ఆదిలాబాద్ 'రిమ్స్'లో ఎంబీబీఎస్ సీటు కైవసం..**

**- మేస్త్రి, వ్యవసాయ కూలీ బిడ్డ భలేరావ్ అభినవ్ ఘనత**

బైంసా :సెప్టెంబర్ 04:విజన్ ఆంధ్ర భైంసా: మండలంలోని ఒక చిన్న పల్లె ఇలెగాం గ్రామం నుంచి దళిత సామాజిక వర్గానికి చెందిన ఒక సామాన్య కూలీ బిడ్డ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన వైద్య చదువుకు ఎంపికయ్యాడు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం.. పూట గడవడమే గగనమయ్యే ఆర్థిక పరిస్థితులు.. ఇవేవీ ఆ యువకుడి ఉన్నత ఆశయానికి అడ్డుకట్ట వేయలేకపోయాయి. దారిద్ర్యాన్ని ఎదురొడ్డి, కటిక పేదరికాన్ని జయించి జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష (నీట్)లో సత్తాచాటాడు. నిర్మల్ జిల్లా భైంసా మండలం ఇలేగాం గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థి భలేరావ్ అభినవ్ వైద్య చదువుకు అర్హత సాధించి పల్లె ముద్దుబిడ్డగా నిలిచాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో అభినవ్ 450 మార్కులు సాధించి, ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ రిమ్స్ (=×మీా) మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ (వీదీదీా) సీటు సొంతం చేసుకున్నాడు.

లితల్లిదండ్రుల శ్రమే పెట్టుబడిగా..

ఇలేగాం గ్రామానికి చెందిన భలేరావ్ ఆనందరావు, కాంతబాయి దంపతుల కుమారుడే అభినవ్. తండ్రి ఆనందరావు మేస్త్రి పని చేస్తూ, తల్లి కాంతబాయి వ్యవసాయ కూలీగా నిత్యం కష్టపడుతూ కొడుకును చదివించారు. తమలాగా కొడుకు రెక్కల కష్టం చేయకూడదని, ఉన్నత చదువులు చదవాలని ఆ దంపతులు అహర్నిశలు శ్రమించారు. తల్లిదండ్రుల కష్టాన్ని కళ్లారా చూసిన అభినవ్.. ఎలాగైనా డాక్టర్ కావాలని బలంగా నిశ్చయించుకున్నాడు. ఎటువంటి ఖరీదైన కార్పొరేట్ కోచింగ్‌లు లేకపోయినా, పట్టుదలతో సొంతంగా ప్రణాళికాబద్ధంగా చదివి ఈ ఘనత సాధించాడు.

**ఉచిత వైద్యమే నా లక్ష్యం:లిభలేరావ్ అభినవ్"**

మా అమ్మనాన్నలు పడిన కష్టమే నన్ను ఈ రోజు ఈ స్థాయికి తెచ్చింది. నేను చదువుకునేటప్పుడు నా కళ్లముందు మా అమ్మ చేసే వ్యవసాయ కూలీ పని, నాన్న చేసే మేస్త్రి పనే గుర్తొచ్చేవి. వారు నా కోసం పడిన శ్రమ వృథా కాకూడదనే పట్టుదలతో చదివాను. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ రిమ్స్ కాలేజీలో సీటు రావడం చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఉత్తమ వైద్యుడిగా మారి, మా గ్రామం లాంటి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తాను.



**గ్రామంలో హర్షాతిరేకాలు:**



అణగారిన వర్గం నుంచి వచ్చి, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన భలేరావ్ అభినవ్‌ను ఇలేగాం గ్రామస్థులు, దళిత సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా అభినందించారు. నిరుపేద కుటుంబం నుంచి ఎంబీబీఎస్‌కు ఎంపికైన అభినవ్.. నేటి యువతకు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గొప్ప స్ఫూర్తిగా నిలిచాడని పలువురు కొనియాడారు.